CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KAMMAM, NIZAMABAD, MAHABOOBNAGAR, KURNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAHMUNDRY, VIZAG.



## భారతరత్నం

# మన పివి

2వ పేజీలో...

పివి,చరణ్‌సింగ్,
స్వామినాథన్‌లకు
భారతరత్న
ఇప్పటికే కర్పూరీ ఠాకూర్,
అద్వానీలకు ప్రకటన
ఈ యేడాది ఏకంగా
ఐదుగురికి భారతరత్న
పివి దార్శనికతను
కొనియాడిన
ప్రధాని మోడీ





2వ పేజీలో...

## కృష్ణా జలాల్లో వాటాను

# వదులుకున్న కెసిఆర్

- ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు
- కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం
- జగన్‌తో లాలూచీ రాజకీయాలు
- రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన
- మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు
- ప్రజాస్వామ్యంలో రాచరికానికి తావులేదు
- వాహనాల రిజిస్ట్రేషన్ పేరు టిజిగా మార్పు
- తెలంగాణ తల్లి విగ్రహంలోనూ మార్పులు
- గ్రూప్ పరీక్షలు నిర్వహించి తీరుతాం
- అసెంబ్లీ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09:కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న ఘనత కెసిఆర్‌దని, ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం రాశారని, ఇప్పుడేమో డ్రామాలు ఆడుతున్నారని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. జగన్‌తో లాలూచీ రాజకీయాలు నడిపిందెవరని ప్రశ్నించారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన చేసింది నిజం కాదా అని అన్నారు. మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు వారు కాదా అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా కృష్ణాజలాపై చేసిన అన్యాయాలు మొదలు అందెశ్రీ, గూడ అంజయ్య, గద్దర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, అమరవీరులకు జరిగిన అవమానాలపై సిఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్‌ను ఏకి పారేశారు. ప్రజాస్వామ్యంలో రాచరికం ఉండకూడదని భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాద తీర్మానంపై మాట్లాడారు. కృష్ణా నదీ జలాలు, ఆ నదిపై ఉన్న ప్రాజెక్టులు క్రిష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందన్న వాదనను రేవంత్ రెడ్డి ఖండించారు. 2014 నుంచి 23 వరకూ కేఆర్ఎంబీ సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు కేసీఆర్ వెళ్లారని.. తాము ఇంత వరకూ ఏ సమావేశాలకు వెళ్లలేదని అన్నారు. ప్రాజెక్టులను కేంద్రం అధీనంలోకి తీసుకుంటున్న మోదీకి వ్యతిరేకంగా ఢిల్లీకి వెళ్లి అమరణ నిరాహార దీక్ష చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు.



2వ పేజీలో...

# ఆన్‌లైన్ ద్వారా మేడారం దేవతలకు బంగారం

## లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్

# ఎంపిలతో కలసి మోడీ లంచ్

## పాల్గొన్న టిడిపి ఎంపి రామ్మోహన్ నాయుడు



న్యూఢిల్లీ, :దేశ ఆర్థిక వ్యవస్థపై కేంద్రం విడుదల చేసిన శ్వేతపత్రంపై పార్లమెంట్‌లో శుక్రవారం చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం నెలకొంది. ఈ క్రమంలోనే పార్లమెంట్ ప్రాంగణంలో ఓ అనూహ్య దృశ్యం కన్పించింది. పార్టీలకు అతీతంగా కొంతమంది ఎంపీలతో కలిసి ప్రధాని మోదీ పార్లమెంట్ క్యాంటీన్ లో భోజనం చేసి అందర్నీ ఆశ్చర్యపర్చారు. భాజపాతో సహా పలు పార్టీలకు చెందిన ఎనిమిది మంది ఎంపీలను ప్రధాని నేడు లంచ్‌కు ఆహ్వానించారు. దీనిగురించి మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఎంపీలకు ప్రధాని నుంచి ఫోన్ వచ్చింది. 'పదండి.. ఈ రోజు మీకో పనిష్మెంట్ ఇస్తాను' అని మోదీ వారితో సరదాగా అన్నట్లు సమాచారం. అనంతరం ఎంపీలతో కలిసి ప్రధాని పార్లమెంట్ క్యాంటీన్‌కు వెళ్లారు. భాజపా ఎంపీలు హీనాగవిత్, ఎల్.మురుగన్, టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు, బీఎస్పీ ఎంపీ రితేశ్ పాండే తదితరులు ప్రధానితో కలిసి భోజనం చేశారు. దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగిన ఈ లంచ్‌లో ప్రధాని మోదీ పలు విషయాలపై ముచ్చటించి నట్లు తెలుస్తోంది. విదేశీ పర్యటనల విశేషాలు, వ్యక్తిగత విషయాలను ఆయన పంచుకున్నట్లు సమాచారం. తనతో పాటు ఆ ఎంపీల భోజనానికి అయిన ఖర్చును ప్రధానే చెల్లించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.




## ఆక్రమణ ప్రాంతాల్లోనే

# డెమోలిషన్ డ్రైవ్

## జిల్లా మెజిస్ట్రేట్ వందనా సింగ్

హల్ద్వాని: ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానిలో జరిగిన హింస గురించి జిల్లా మెజిస్ట్రేట్ వందనా సింగ్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. హైకోర్టు ఆదేశాలతోనే హల్ద్వానిలో వివిధ ప్రదేశాల్లో ఆక్రమణకు గురైన ప్రాంతాల్లో డ్రైవ్ చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ నోటీసులు ఇచ్చామని, స్పందించే సమయం కూడా ఇచ్చామన్నారు. కొందరు హైకోర్టును ఆశ్రయించారని, కొందరికి మాత్రం టైం ఇవ్వలేదన్నారు. టైం ఇవ్వని ప్రాంతాల్లో కూల్చివేత చర్యలు చేపట్టినట్లు వందనా సింగ్ తెలిపారు. ఒక్కర్ని టార్గెట్ చేసి చర్యలు చేపట్టలేదని ఆమె అన్నారు. ఓ ఖాళీ ప్రదేశంలో ఉన్న ప్రాపర్టీలో రెండు భవనాలు ఉన్నాయని, అది మతపరమైన కట్టడంగా ఎటువంటి రిజిస్ట్రేషన్ లేదన్నారు. ఆ స్థలానికి ఎటువంటి గుర్తింపు లేదన్నారు.



2వ పేజీలో...

## తెలంగాణపై పట్టుకోసం

# బిజెపి యత్నం

## కరీంనగర్‌లో మళ్లీ గెలుపు కోసం బండి పట్టు యాత్రతో ప్రజల్లో పట్టుకు ప్రయత్నాలు

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: దేశవ్యాప్తంగా ఏర్పడిన సానుకూల వాతావరణంలో భాగంగా కరీంనగర్‌లోనూ బీజేపీ పట్ల గతం కంటే మెరుగైన పరిస్థితులు ఉన్నాయని ఆ పార్టీ నాయకత్వం భావిస్తున్నది. ఈ వాతావరణాన్ని మరింత సానుకూలంగా మార్చుకునేందుకు కేంద్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను కూడా ప్రజల వద్దకు చేర్చి వారు పొందుతున్న లబ్దిలో మోదీ ప్రభుత్వ వాటా కూడా ఉందనే అవగాహన కల్పించాలని భావిస్తున్నారు. నియోజకవర్గంలోని నాలుగు లక్షల హిందూ కుటుంబాలకు అయోధ్యలోని శ్రీరామ చిత్రపటాలను పంపిణీ చేయనున్నారు. గతంలో చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంతో తెలంగాణాలో బీజేపీ రూపురేఖలే మారిపోయాయి.. అదే తరహాలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపడుతున్న ప్రజాహిత యాత్రతో నియోజకవర్గంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించబోతోంది. రాబోయే ఎన్నికల్లో ఎంపీ సీటుతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం. రాష్ట్రంలో బీజేపీ పవనాలు వీస్తున్నాయి. 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకెళుతున్నాము. కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి మరోమారు లోక్‌సభపై బండి సంజయ్ ఆసక్తిగా ఉన్నారు. ఆయన ఇప్పటికే ప్రచారంలో బిజీగా ఉన్నారు. అలాగే యాత్రకు కూడా రంగం సిద్దం చేశారు. ఇకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా పోటీకి సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఉత్తర తెలంగాణలో కరీంనగర్ జిల్లాలో భాజపాకు మంచి పట్టు ఉంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన బండి సంజయ్ భారీగా ఓట్లను రాబట్టారు. అదే ఉత్సాహంతో కరీంనగర్ పార్లమెంట్ స్థానంను ఓటర్ల సహకారంతో దక్కించుకోవాలని బిజెపి భావిస్తోంది. ఇక్కడ బిజెపి ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు పోటీ చేస్తారన్న ప్రచారం ఉంది. కానీ సిట్టింగ్‌కే టిక్కెట్ అన్నది ఖరారు అయ్యింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టి కృషితో కరీంనగర్ భాజపా అభ్యర్థి బండిని మరోమారు గెలుపించు కోవాలని పార్టీ భావిస్తోంది. ఇందులో భాగంగా మళ్లీ కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా భాజపా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి వివరించాలని బండి కార్యకర్తలకు సూచించారు.

విషయం తెలిసిందే. దీంతో రికార్డు స్థాయిలో ఈ ఏడాది మొత్తం ఐదుగురికి భారతరత్న అవార్డులు ప్రకటించినట్టయ్యింది. సాధారణంగా ఏడాదికి 3 భారతరత్న అవార్డులు ఇస్తారు. కానీ ఈ ఏడాది ప్రభుత్వం ఐదుగురికి ప్రకటించడం విశేషం. ఈరంతా ఉద్దండులే కావడం విశేషం. చౌదరి చరణ్ సింగ్ జూలై 28, 1979 నుంచి జనవరి 14, 1980 మధ్యకాలంలో, పీవీ నరసింహారావు జూన్ 21, 1991 నుంచి మే 16, 1996 వరకు దేశ ప్రధానమంత్రులుగా సేవలు అందించారు. ఇక హరితవిప్లవ పితామహుడైన ఎంఎస్ స్వామినాథన్ దేశానికి ఎనలేని సేవలు అందించారు. ఈ మేరకు ప్రధాని మోదీ 'ఎక్స్ ( ట్విటర్)' వేదికగా వెల్లడించారు. దేశానికి వీరు అందించిన సేవలను కొనియాడారు. తాజా ప్రకటనతో ఈ ఏడాది మొత్తం ఐదుగురిని ఈ పురస్కారం వరించింది. అంతకుముందు భాజపా అగ్రనేత ఎల్‌కే అద్వాణీ, బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్‌కు 'భారతరత్న' ప్రకటించిన సంగతి తెలిసిందే. రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు ఈ దేశానికి అందించిన సేవలు అపారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో ఆయన నాయకత్వం బలమైన పునాది వేసింది. పీవీ హయాంలో ప్రపంచ మార్కెట్‌ను భారత్ ఆకర్షించింది. ఆయన పాలనలో ఆర్థిక వృద్ధికి కొత్త శకం మొదలైంది. విదేశాంగ విధానం, విద్యారంగంలో ఆయన చేసిన సాటిలేని సేవలను గౌరవించడం ప్రభుత్వానికి దక్కిన అదృష్టం అని ప్రధాని మోదీ కొనియాడారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావును భారతరత్నతో సత్కరించడం ఆనందంగా ఉంది. ప్రముఖ పండితుడు, రాజకీయవేత్త అయిన నరసింహారావు వివిధ హోదాలలో విస్తృత సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంటు, అసెంబ్లీ సభ్యునిగా ఎన్నో ఏళ్లుగా ఆయన విశేష కృషి చేశారు. భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో, దేశ శ్రేయస్సు, అభివృద్ధికి బలమైన పునాది వేయడంలో దూరదృష్టి గల నాయకత్వం కీలక పాత్ర పోషించింది. నరసింహారావు ప్రధానిగా పనిచేసిన కాలం ఆర్థికాభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలికిందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ఇస్తున్నట్లు ప్రకటించారు. దేశానికి చేసిన విశేష కృషికి గానూ భారతరత్న ఇవ్వడం సంతోషకరమైన విషయమని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సంక్షేమానికి వ్యవసాయం, రైతులు మూలస్తంభాలు. దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు వ్యవసాయంలో తీసుకువచ్చిన మార్పులు పెనుమార్పులు తీసుకువచ్చాయి. భారతీయ వ్యవసాయాన్ని ఆధునీకరించే దిశగా చాలా ప్రయత్నాలు చేశారు. ఒక ఆవిష్కర్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించారు. ఆయన ముందుచూపు వ్యవసాయ రూపరేఖలు మార్చడమే కాకుండా ఆహార భద్రతకు హామీ ఇచ్చిందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## -జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత

## -గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పీ చైర్పర్సన్



**జోగులాంబ** : గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరిత గురుకుల ప్రిన్సి పాల్ కి సూచించారు. గురుకుల విద్యార్థులు తమకు హాస్టల్ లో మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం పెట్టడం లేదని బుధవారం గురుకుల పాఠశాల విద్యార్థులు ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకుగానూ రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శుక్రవారం గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం, మార్లబీడు గ్రామం లో కొనసాగుతున్న కేటిదొడ్డి మండల గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం కాకుండా వారి ఇష్టానుసారంగా నాణ్యత లేని భోజనం అందిస్తున్నారని, దీంతో సక్రమంగా భోజనం చేయకుండా ఆకలితో పస్తులుండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పాఠశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, విద్యార్థులకు నెలనెలా అందించాల్సిన మెస్ చార్జీలు కూడా సక్రమంగా అందించకపోవడంతో తమను చూసేందుకు వచ్చిన మా తల్లిదండ్రులతోనే సబ్బులు, ఇతరత్రా వస్తువులు తెప్పించుకోవాల్సి వస్తుందని అన్నారు. మరీ మాకు నెలనెలా ప్రభుత్వం అందజేసే కాస్మోటిక్ చార్జీలు ఎక్కడికి పోతున్నాయని ప్రిన్సిపాల్ ని అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా లేట్ ఫీజు అంటూ విద్యార్థుల నుంచి ఫైన్ల రూపంలో దాదాపు రూ. 200ల వరకు వసూలు చేస్తున్నారని వాపోయారు. ముఖ్యంగా త్వరలో పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న క్రమంలో మాకు సరైన భోజనం లేకపోతే ఖాళీ కడుపులతో ఎలా చదివేదని, ఒక్కోసారి ఖాళీ కడుపుతో ఉంటూ చదువుపై ఆసక్తి చూపలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ విషయాలను ఎలాగైనా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడానికే తాము రోడ్డెక్కి నిరసన తెలపాల్సి వచ్చిందని చైర్పర్సన్ కి తెలిపారు. ఇందుకు స్పందించిన ఆమె ప్రిన్సిపాల్ తో మాట్లాడి ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సమస్యలను కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, తదితరులు ఉన్నారు.

## పీవీకి భారత రత్న: కేటీఆర్ హర్షం

హైదరాబాద్ : తెలంగాణ బిడ్డ, తెలుగు ప్రజల గౌరవం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర సన్మానం భారతరత్నను ప్రకటించడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం ప్రకటించారు. పీవీ నరసింహారావు కి భారతరత్న ప్రకటించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు. గతంలో పార్టీ అధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి హోదాలో అనేకసార్లు పివికి భారతరత్న ప్రకటించాలని కోరిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా పివి శతజయంతి ఉత్సవాలను నిర్వహించి భారతరత్న ప్రకటించాలని కోరిన విషయాన్ని ప్రస్తావించారు.

## ఘనంగా గాయత్రి జూనియర్ కళాశాల ఫేర్ వెల్ డే సంబురాలు

పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: గాయత్రి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడుకోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ సురేష్, వెంకట్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు. విద్యార్థులను ఉద్దేశించి గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థి దశలో మీరు మంచి విజయం సాధించినట్లయితే ఉన్నతమైన విద్యకై అర్హత పొంది మంచి ఉద్యోగ స్థాయిలో నిలిచి కళాశాలకు, అధ్యాపకుల కు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని చెప్పారు. అంతేకాక మార్చిలో జరిగే ఎగ్జామ్స్ కి అందరూ బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలి అని అన్నారు. తరువాత విద్యార్థిని విద్యార్థులు రంగు రంగుల డ్రెస్సులతో ఆటపాటలతో పలువురిని ఆనంద పరిచేలా సాంస్కృతిక కార్యక్రమాలతో ఒకరికి ఒకరు వీడుకోలు చెప్పుకుంటూ డాన్స్ లతో ఆనందంతో ఉత్సాహ పరిచారు. కళాశాలలో నిర్వహించినటు వంటి ఆటల పోటీలలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ద్వారా మేడారం దేవతలకు బంగారం

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, : అసెంబ్లీ కమిటీ హాలులో ఆన్‌లైన్ ద్వారా మేడారం సమ్మక్క-సారక్కలకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ కమిటీ హాలులో ఆన్‌లైన్ ద్వారా మేడారం సమ్మక్క, సారలమ్మలకు నిలువెత్తు బంగారం సమర్పించేకార్యక్రమాన్ని సీఎంరేవంత్ రెడ్డిప్రారంభించారు. అనంతరం తన మనవడు రియాన్ష్ నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు. అలాగే తన మనవరాలి నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర అధికారులు హాజరయ్యారు. మేడారం జాతరకు వెళ్లలేని భక్తుల కోసం అమ్మవార్లకు ఇచ్చే నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది. మేడారానికి వెళ్లలేని భక్తులు సమ్మక్క సారక్కలకు బంగారంగా భావించే బెల్లం సమర్పించే అవకాశంతో పాటు ప్రసాదం తెప్పించుకునే సదుపాయాన్ని రాష్ట్రప్రభుత్వం కల్పించింది. మీసేవ, పోస్టాఫీసులతో పాటు 'టీ-యాప్ ఫోలియో' యాప్ ద్వారా సేవలు పొందేలా ఏర్పాటు చేశారు.

ఇకపోతే తెలంగాణ ఉద్యమ సమయంలో వాహనాలు, బోర్డులపై అందరూ టీజీ అని రాసుకున్నారు. కొందరు యువకులు తమ గుండెలపై టీజీ అని పచ్చబొట్టు వేయించు కున్నారు. కేంద్రం తమ నోటిఫికేషన్‌లో టీజీ అని పేర్కొంది. అందరి ఆకాంక్షలకు విరుద్ధంగా గత ప్రభుత్వం తమ పార్టీ పేరు గుర్తొచ్చేలా టీఎస్ అని పెట్టింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మేం రాష్ట్ర అక్షరాలను టీజీగా మార్చాలని నిర్ణయించామని అన్నారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాచరిక ఆనవాళ్లు ఉన్నాయి. తెలంగాణ తల్లి అంటే.. మనకు అమ్మ, అక్క, చెల్లి గుర్తు రావాలి. మన ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదు. తెలంగాణ తల్లి అంటే గడీలో ఉండే మహిళ కాదు.. శ్రమజీవికి ప్రతీకగా ఉండాలి. అందెశ్రీ అనే కవి తెలంగాణకు గొప్ప గీతాన్ని అందించారు. జయజయహే గీతం తెలంగాణ ఉద్యమంలో అందరికీ స్ఫూర్తినిచ్చింది. రాష్ట్రం వచ్చాక జయజయహే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు సూచనలు ఇచ్చి ఉంటే బాగుండేదని సీఎం అన్నారు. సభకు రాకపోవడం అసెంబ్లీ మర్యాదను అవమానించినట్లే అన్నారు. ప్రతి పక్ష నేతలు ఇప్పటికైనా సరైన పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రాచరిక పోకడలు పోవాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే రాష్ట్ర అధికారిక చిహ్నం మారుస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిని తీసుకొచ్చింది. మా సర్కార్ సంక్షేమ పథకాలు అమలు చేసి సరిగ్గా రెండు నెలలు.. ప్రతిపక్ష నేతలు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అంటే కేవలం భౌగోళిక ప్రాంతమే కాదు.. ఒక ఎమోషన్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# తెలంగాణపై పట్టుకోసం బిజెపి యత్నం

మొదటిపేజీ తరువాయి...

ఇదే ఎజెండాగా యాత్రకు సిద్దం అవుతున్నారు. అవినీతిరహిత పాలన భాజపా ద్వారానే సాధ్యమైందన్నారు. సంస్థాగత నిర్మాణంలోని లోపాలను సవరించుకొని కార్యకర్తలను పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఎరువుల కార్మాగారం ఏర్పాటు ప్రధాని మోదీతోనే సాధ్యమైం దన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో మరోదఫా విజయం సాధిస్తామని బండి సంజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో పట్టు సాధించాలని బీజేపీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో బీజేపీ అత్యధిక పార్లమెంట్ స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించింది. కరీంనగర్‌లో మళ్లీ విజయ సాధించేందుకు సిట్టింగ్ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ప్రజాహిత యాత్ర పేరిట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో పర్యటించాలని నిర్ణయించారు. తొలి విడతలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలలో 119 కిలో మీటర్ల యాత్ర చేసేందుకు ఆయన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. 10న కొండగట్టులో అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేడిపల్లి నుంచి సంజయ్ తన యాత్రను ప్రారంభించా లని నిర్ణయించుకున్నారు. 119 కిలోమీటర్ల ఈ యాత్రను సిరిసిల్ల జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న తంగళ్లపల్లిలో ముగింపు సభను నిర్వహించనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేలోగానే తన యాత్రను పూర్తి చేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు రోజుల చొప్పున యాత్ర ఉండేలా రూట్‌మ్యాప్‌ను ఖరారు చేసుకున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లోని అన్ని మండలాలను చుట్టివచ్చేలా, అత్యధిక సంఖ్యలో గ్రామాల్లోకి వెళ్ళి ప్రజలతో మమేకం కావాలని, వారి సమస్యలను అడిగితెలుసుకొని పరిష్కారానికి కార్యాచరణ రూపొందించుకోవాలని ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం వెచ్చించిన నిధులను, అలాగే కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తారు. ప్రతి గ్రామంలో ఆ గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా అందించిన నిధుల వివరాలను తెలుపుతూ ఫ్లెక్సీలను, హోర్డింగ్‌లను ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్రం నుంచి వస్తున్న నిధులపై అవగాహన కల్పించనున్నారు. అన్ని మండలాలతోపాటు మున్సిపాలిటీలు కవర్ అయ్యేలా రూట్‌మ్యాప్‌ను రూపొందించుకుంటున్నారు. ఈనెల 10న తొలి విడత పాదయాత్రను కొండగట్టు అంజనేయస్వామి సన్నిధిలో పూజలు నిర్వహించి మేడిపల్లి మండల కేంద్రం నుంచి ప్రారంభిస్తారు. అక్కడ నుంచి కొండాపూర్, రంగాపూర్, బీమారం, మన్నెగూడ, బొమ్మెన, దూలూరు, సిరికొండ, కథలాపూర్ గ్రామాల వరకు యాత్ర నిర్వహిస్తారు. ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వాహనాల్లో వెళుతూ గ్రామాల్లో ప్రజలందరిని కలుస్తూ పాదయాత్ర నిర్వహిస్తారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 90వేల పైచిలుకు మెజారితో గెలుచుకున్న కరీంనగర్ స్థానంలో ఈసారి భారీ మెజార్టీని సాధించి బీజేపీ కంచుకోటగా మార్చుకోవాలని భావిస్తున్నారు.

# ఒకటో తారీఖున జీతాలు ఇచ్చామనడం అసత్యం : హరీశ్‌రావు



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటో తారీఖున జీతాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం అసత్యం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. పలు శాఖల్లో ఏడో తారీఖు వరకు కూడా జీతాలు పడ్డాయి. ఇప్పటికీ కొన్ని శాఖల్లో జీతాలే పడలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతభత్యాలు ఇచ్చామని సీఎం చెప్పారు. అది సత్య దూరం. ఏడో తారీఖు వరకు కూడా జీతాలు పడ్డాయి. కాంట్రాక్ట్ లెక్చరర్లకు రెండు నెలల జీతాలు రాలేదు. ఐకేపీ, వీవోఏలకు జీతాలు పడలేదు. విద్యాశాఖలో సర్వశిక్షా అభియాన్‌లో జీతాలు పడని పరిస్థితి. వీటిని సీఎం కరెక్షన్ చేసుకోవాలి.. ఒకటో తారీఖున కాదు.. ఆరేడు తారీఖు వరకు జీతాలు ఇచ్చారని హరీశ్‌రావు తెలిపారు. ఈ రాష్ట్రంలో జనవరి నెలలో ఆసరా పెన్షన్లు ఇవ్వలేదు. ఫిబ్రవరి ఒకటి, రెండో తారీఖు నుంచి పెన్షన్లు ఇవ్వడం స్టార్ట్ చేశారు. అది జనవరి నెలదా..? ఫిబ్రవరి నెలదా..? స్పష్టత ఇవ్వాలి. ఒకటో తారీఖు రోజునే పెన్షన్లు ఇచ్చామని గొప్పలు చెప్పి పప్పులో కాలేశారు. ఇది కరెక్షన్ చేసుకోవాలి అని హరీశ్‌రావు సూచించారు. రైతుబంధు విషయంలో అసత్యాలు మాట్లాడారు. తాము రూ. 7500 కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే.. దాదాపు రూ. 6 వేల కోట్ల మొదటి నెల రోజుల్లోనే ఇచ్చాం. మిగిలి దాని విషయంలో ఆలస్యం జరిగి ఉండొచ్చు. మీ హయాంలో ఇవ్వాల్సింది ఇంకా చాలా ఉంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## పారిశుద్ధ్యం పనులపై అలసత్వం వహించవద్దు.. కలెక్టర్ ప్రియాంక అలా

మొదటిపేజీ తరువాయి...

భద్రాద్రి కొత్తగూడెం: రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనుల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంకా అలా చంద్రుగొండ మండల కేంద్రంతో పాటుగా తిప్పనపల్లి గ్రామంలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ పనులను సందర్శించారు. తిప్పనపల్లి గ్రామంలోని వైకుంఠధామం లో నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణపరులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనుల్లో భాగంగా గ్రామాల్లో ఎప్పటికప్పుడు వీధులను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు మండలంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పనుల యొక్క అంచనా వేయాలను త్వరితగతిన పూర్తి చేసి అందించాలన్నారు. పదోతరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు ఉపాధ్యాయులు ఎవరికి సెలవులు మంజూరు చేయెుద్దని పాఠశాల ప్రధానోపాధ్యాయుల్ని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు..

## ప్రత్యేకహోదా హామీని విస్మరించిన ప్రధాని మోడీ తీరుపై కెవిపి ఘాటు విమర్శలు

విజయవాడ, : మోదీ ప్రభుత్వం ఏపీకు తరతరాలుగా తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ, కేవీపీ రామచంద్ర రావు అన్నారు. శుక్రవారం నాడు కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ.. ఏపీకు పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్నారని.. ఆ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. విభజన చట్టంలో హామీలు అమలు కావాలని శక్తికి మించి తాను పోరాడానని తెలిపారు. మోదీ అమరావతికి పవిత్ర జలాలకు బదులు కలుషిత జలాలు తీసుకొచ్చినట్లుందని ఆరోపించారు. వైసీపీ ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఎవరూ ఏపీకి రాజధాని లేదని మోదీని ప్రశ్నించింది లేదని కేవీపీ రామచంద్ర రావు చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. ఇసుక రవాణా, మద్యంలో వచ్చే ఆర్థిక వనరులు ముఖ్యమంత్రి జగన్‌తో పాటు బీజేపీకు వాటాలు వెళ్తున్నాయని ఆరోపించారు. అన్ని రాష్ట్రాలల్లో మంత్రులు, పెద్ద స్థాయి నేతలు అరెస్టవుతారని.. కానీ ఈడీ, ఇన్ కం టాక్స్, మోదీ దృష్టిలో ఏపీ క్లీన్‌గా ఉందని అన్నారు. ఏపీలో మంత్రులు, అధికారులపై చర్యలకు మోదీ అంగీకరించరని దెప్పిపొడిచారు. మోదీ సహకారం లేకుండా ఏపీ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేయగలదా..? అని కేవీపీ రామచంద్ర రావు ప్రశ్నించారు.

రావును ముఖ్యమంత్రిని చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని పొడిచి చంపిన ఉదంతం తెలిసిందే. ఆ జుగుప్సాకరమైన ఉదంతం అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రామ్ లాల్ మహాశయుని దర్శకత్వం లో జరిగింది. ఆ తర్వాత సంభవించిన పరిణామాల్లో ఎన్‌టిఆర్ తన పార్టీ శాసన సభ్యులను కర్నాటకకు తీసుకెళ్లి అక్కడి రిసార్టుల్లో దాచి ఉంచడమూ ఎరుకే. కేంద్రంలోని పాలక పక్షాల బాహాటమైన వెన్నుదన్నుతో రాష్ట్రాల్లో ప్రజల తీర్పుకి పట్టపగలే తూట్లు పొడిచే నిర్వాకం మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో అధికార శివసేనను చీల్చి శాసన సభ్యులను గుజరాత్‌కు, అసోమ్‌కు తీసుకుపోయి దాచిపెట్టిన సందర్భంలో మరింత రక్తి గట్టింది. ఇప్పుడు ఇదే రిసార్ట్ రాజకీయం జార్ఖండ్, బీహార్‌లలో చోటు చేసుకొన్నది. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ 8 ఎకరాల భూమిని తన పేరిట అక్రమంగా బదలాయింప జేసుకొన్నాడన్న ఆరోపణపై దర్యాప్తు చేస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ (ఇడి) ఆయనను పెట్టిన ముప్పుతిప్పలు కళ్ళ ముందున్నవే. చివరికి ఆయన రాజీనామా చేసేలా చేసి అరెస్టు చేసేంత వరకు నిద్రపోలేదు. హేమంత్ రాజీనామా తర్వాత అధికార కూటమి అసెంబ్లీలో స్పష్టమైన మెజారిటీ కలిగినప్పటికీ చంపయ్ సోరెన్ చేత ప్రమాణ స్వీకారం చేయించడానికి గవర్నర్ ఒక రోజు ఆలస్యం చేశారు. దానితో పాలక కూటమి బలపరీక్ష జరిగే వరకు తన ఎంఎల్‌ఎలను హైదరాబాద్‌లో దాచి ఉంచక తప్పలేదు. బీహార్‌లో నితీశ్ కుమార్ మళ్ళీ మరొక్కసారి రాజకీయ విధేయతను మార్చుకొని మహాఘట్‌బంధన్ నుంచి ఎన్‌డిఎ కూటమికి ఫిరాయించిన పిమ్మట వెనువెంటనే ఆయన చేత తిరిగి ప్రమాణ స్వీకారం చేయించి ఆయన కొత్త ప్రభుత్వ బలపరీక్ష తేదీని దూరం దూరం జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ఆర్‌జెడి కూటమిలోని కాంగ్రెస్ శాసన సభ్యులను కాపాడుకోడం కోసం హైదరాబాద్ రిసార్టుల్లో ఉంచారు. ప్రజల తీర్పును జుట్టు పట్టుకొని రిసార్టులకు ఈడ్చే ఈ దౌర్భాగ్యం కూడా భారత స్వాతంత్ర్య శతాబ్ది 2047 వరకూ కొనసాగి వికసిత్ భారత్ అంటే అదేనని ఇల్లెక్కి చాటడం ఖాయమనిపిస్తున్నది. లేక పాకిస్తాన్‌లో ఎన్నికల సందర్భంగా ఇమ్రాన్ ఖాన్ మద్దతుదార్లను సైన్యం ఆదేశాలతో పోలీసులే హింసలకు గురిచేస్తున్న మాదిరిగా మన దేశంలో కూడా అప్పటి కేంద్ర పాలక పక్షం గవర్నర్ల ద్వారా ముఖ్యమంత్రులను మార్పించే విధానం శాసనబద్ధం అవుతుందేమో! హేమంత్ సోరెన్ అన్నట్టు పార్లమెంటు సభ్యులను, రాష్ట్రపతులను సైతం ఇడి చేత అరెస్టు చేయించే రోజులు దాపురిస్తాయేమో, ప్రజాస్వామ్య భవనాన్ని కూల్చడం ప్రారంభించిన తర్వాత అది ఒక చోట ఆగుతుందా? జార్ఖండ్ అసెంబ్లీలో సోమవారం నాడు జరిగిన విశ్వాస పరీక్షలో కొత్త ముఖ్యమంత్రి పంచయ్ సోరెన్ ప్రభుత్వానికి అనుకూలంగా 47 మంది, వ్యతిరేకంగా 29 మంది శాసన సభ్యులు ఓటు వేశారు. ఒక ఇండిపెండెంటు సభ్యుడు ఓటింగ్‌లో పాల్గొన లేదు. మొత్తం శాసన సభ బలం 81. బలపరీక్ష ఘట్టం పాలక కూటమికి హేమంత్ సోరెన్ పట్ల గల విధేయతను చాటింది. ముఖ్యమంత్రి చంపయ్ విశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ చేసిన ప్రసంగాన్ని 'హేమంత్ సోరెన్ తమకు దన్నుగా ఉంటే చాలు ధైర్యంగా ముందుకు పోతాం అని, హేమంత్ ప్రభుత్వం రెండో భాగానికి నాయకత్వం వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రాన్ని అస్థిర పరచాలనే కుట్రను తమ ఐక్యత భగ్నం చేసిందని పంచయ్ సోరెన్ లీ లో ప్రకటించారు. తనపై ఆరోపణలను రుజువు చేస్తే జార్ఖండ్‌ను విడిచిపెడతానని మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సవాలు చేశారు. రాజ్ భవన్ ప్రోద్భలంతోనే ఒక ముఖ్యమంత్రిని ఇలా అరెస్టు చేశారని, గిరిజనులను బిజెపి అంటరానివారుగా చూస్తున్నదని డా. అంబేడ్కర్ మాదిరిగానే వారు బుద్ధిజాన్ని స్వీకరించక తప్పనిస్థితి తల ఎత్తుతున్నదని కూడా అభిప్రాయపడ్డారు. జార్ఖండ్ అసెంబ్లీకి ఎన్నికలు ఈ సంవత్సరాంతంలోగా జరగవలసి ఉంది. ఈ కొద్ది కాలానికే ముఖ్యమంత్రిని బలవంతంగా దింపి అరెస్టు ద్వారా అప్రతిష్ఠపాలు చేయడంలో కేంద్ర పాలకుల కుట్రే కనిపిస్తున్నదన్న విమర్శ తోసిపుచ్చదగినదిగా కనిపించడం లేదు. ఢిల్లీ నుంచి రాంచీ వరకు హేమంత్ సోరెన్‌ను ఇడి వేటాడి, వెంటాడిన తీరు సమంజసం అనిపించడం లేదు. ఘోరమైన ఆర్థిక నేరాలకు పాల్పడిన వారు బిజెపిలో చేరి సురక్షితంగా ఉండగలుగుతున్న ఉదంతాలున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇడి అడుగుపెట్టలేకపోడంలోనే కేంద్ర పాలకులు ప్రతిపక్ష నేతలను పనికట్టుకొని రాచి రంపాన పెడుతున్నారని రుజువు అవుతున్నది.

ప్రచారం జోరందుకుంది. ప్రతిష్టాత్మక బిట్స్ పిలానీ యూనివర్సిటీలో చదివిన పేరు, అక్కడ స్టూడెంట్ లీడర్ గా ఎదిగిన తీరు, టీవీ డిబేట్లు, పదునైనా మాటలతో ఏనుగుల రాకేశ్ రెడ్డి రాజకీయంగా తనపేరు ప్రజలకు తెలిసేలా చేశారు. మొదట్నుంచీ బీజేపీలోనే పని చేసిన ఆయన ఆ పార్టీ భావజాలంతోనే జనాలకు సుపరిచితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ టికెట్ పై ఆశలు పెట్టుకున్న రాకేశ్ రెడ్డి.. చివరకు ఆ టికెట్ మహిళా కోటాలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలిగా ఉన్న రావు పద్మారెడ్డికి దక్కడంతో ఆయన నిరాశకు గురయ్యారు. ఆ తరువాత పార్టీ కోసం కష్టపడుతున్నా అధిష్టానం నుంచి సరైన గుర్తింపు లభించని కారణంగా ఎన్నికలకు కొద్దిరోజుల ముందు బీజేపీ నుంచి తన క్యాడర్ తో కలిసి వైదొలిగేందుకు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పార్టీ పెద్దలకు కూడా సంకేతాలు ఇచ్చినా.. పట్టించుకోకపోవడంతో రాకేశ్ రెడ్డి తీవ్ర వేదనకు గురై బీజేపీ నుంచి తప్పుకున్నారు. ఆ తరువాత అప్పటి ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి ప్రోద్బలంతో అప్పటి మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిని మూటగట్టుకోగా.. అప్పటి నుంచి రాకేశ్ రెడ్డి కూడా ఎక్కడా యాక్టివ్



గా కనిపించిన దాఖలాలు లేవు. వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 2021లో ఎన్నికైన పల్లా రాజేశ్వర్ రెడ్డి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. వాస్తవానికి 2027 మార్చి 29వరకు పదవీ కాలం ఉండటంతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ మేరకు రాష్ట్ర ఎలక్షన్ కమిషన్‌కు ఎన్నికల నిర్వహణపై ఆదేశాలిచ్చింది. తొలి దశలో ఓటర్ల నమోదు ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇదిలాఉంటే రాకేశ్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరే క్రమంలోనే ఎమ్మెల్సీ పదవి హామీతోనే గులాబీ కండువా కప్పుకుంటున్నారనే

పార్టీలో చేర్చుకునే సమయంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి హామీ ఇచ్చిన నేపథ్యంలో వారిద్దరూ కూడా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని రాకేశ్ రెడ్డికే కేటాయించాలని పట్టుబడుతున్నట్లు సమాచారం. దీంతోనే ఇటీవల మళ్లీ తెరమీదకు వచ్చిన రాకేశ్ రెడ్డి చదువుకున్న యువతతో ఇంటరాక్ట్ అయ్యే ప్రయత్నాల్లో పడ్డారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం పట్టభద్రులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా సోషల్ మీడియా వేదికన విజ్ఞప్తి కూడా చేస్తున్నారు. తన క్యాడర్ తో పట్టభద్రులకు దగ్గరయ్యే ప్రయత్నాలు కూడా మొదలుపెట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఫిబ్రవరి 6 వరకు ఓటర్ల నమోదుకు అవకా శం ఉండగా.. ఏప్రిల్ 4 నాటికి తుది ఓటర్ల జాబితా ప్రకటించడంతో పాటు జూన్ 8 నాటికి ఉప ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకుని, ఎమ్మెల్సీ స్థానాలపైనా కన్నేయగా.. బీఆర్ఎస్ పార్టీ కూడా టికెట్ల కేటాయింపులో తీవ్ర కసరత్తు చేస్తోంది. మరి వరంగల్, ఖమ్మం, నల్గొండ స్థానాన్ని ఆ ఇద్దరు నేతలు పట్టుబడుతున్నట్టుగా రాకేశ్ రెడ్డికే కేటాయిస్తుందో.. లేదా మరెవరికైనా అవకాశం ఇస్తుందో చూడాలి.

# రాజ్యసభ ఎన్నికలకు టీడీపీ దూరం

**విజయవాడ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09:** తెలుగుదేశం పార్టీ అవిర్భావం తర్వాత రాజ్యసభలో ప్రాతినిధ్యం కొనసాగుతూ వస్తోంది. పార్టీకి గెలుపోటములు ఎదురైనా.. రాజ్యసభలో మాత్రం టిడిపి సభ్యులు కొనసాగుతూ వచ్చారు. ప్రస్తుతం టిడిపికి ఒకే ఒక రాజ్యసభ సభ్యుడు ఉన్నారు. ఆయనే కనకమెడల రవీంద్ర. వచ్చే నెలలో ఆయన రిటైర్ కానున్నారు. దీంతో రాజ్యసభలో టిడిపికి ప్రాతినిధ్యం లేనట్టే. ప్రస్తుతం ఏపీ నుంచి మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయ్యాయి. దీంతో ఎన్నికలకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెలాఖరున ఓటింగ్ జరగనుంది. అయితే తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. గత ఏడాది మార్చిలో ఎమ్మెల్యే కోటా కింద జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అనూహ్య విజయం దక్కించుకున్నారు. మొత్తం ఆరు స్థానాలకు ఎన్నికలు జరగగా.. చివరి స్థానానికి టిడిపి అభ్యర్థిని నిలిపింది. అప్పటికే నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు వైసీపీలోకి ఫిరాయించారు. కానీ అనూహ్యంగా నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలు టిడిపి అభ్యర్థికి ఓటు వేశారు. దీంతో ఎమ్మెల్సీగా పంచుమర్తి అనురాధ గెలుపొందారు. సరిగ్గా ఇటువంటి ఫలితమే రాజ్యసభ ఎన్నికల్లో రిపీట్ అవుతుందని భావిస్తున్నారు. అందుకే టిడిపి అభ్యర్థిని ప్రకటించాలని చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అది అంత సులువు అయ్యే పని కాదని తెలుతోంది. ఒకవైపు సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. రాజ్యసభ స్థానం దక్కించుకోవాలంటే దాదాపు 45 ఓట్లు అవసరం. ప్రస్తుతం టిడిపికి ఉన్న బలం 18 మంది ఎమ్మెల్యేలు. ఈ లెక్కన మరో 27 మందిని ఆకర్షించాలి. అది అయ్యే పనియేనా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ తప్పకుండా విప్ జారీ చేస్తుంది. పార్టీ ఏజెంట్ కు చూపి ఓటు వేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన ముందుకు వచ్చేది ఎంతమంది? వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులను మార్చుతోంది. సిట్టింగ్లను మార్చడంతో జగన్ పై ఎమ్మెల్యేలు ఆగ్రహంతో ఉన్నారు. కానీ వారు రాజకీయంగా విభేదిస్తారా? లేదా? అన్నది తెలియాలి. సీట్ల సర్దుబాటు, ఎన్నికల వ్యూహాల సమయంలో ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకోవడం కష్టంతో కూడుకున్న పని. ఒకరకంగా చెప్పాలంటే చికాకుతో కూడుకున్న వ్యవహారం. అలాగని రాజ్యసభ పదవితో వచ్చేదేమీ లేదు. ఎన్నికల కీలక సమయంలో టైం వేస్ట్ తప్ప.. మరొకటి కాదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. అందుకే చంద్రబాబు వెనక్కి తగ్గినట్లు సమాచారం. సంఖ్యాపరంగా వ్యత్యాసం ఉండడంతో ఇబ్బంది తప్పదని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో లోకేష్ పట్టుదలతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి చంద్రబాబు ఎలా ముందుకెళ్తారో చూడాలి

# అవుట్ సోర్సింగ్ ఏజన్సీ ల నమోదుకు దరఖాస్తుల ఆహ్వానం



నాగర్ కర్నూల్ ప్రజా క్రాంతి బ్యూరో: 2024-25 అర్థిక సంవత్సరానికి నాగర్ కర్నూల్ జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖలలో పొరుగు సేవలు అందించుటకు మరియు జాబితాలో నమోదు చేసుకోవటానికి అవుట్ సోర్సింగ్ ఏజన్సీల (కాంట్రాక్ట్ లేబర్ రెగ్యులేషన్ ఽ అడాప్షన్ యాక్ట్,1970) నుండి దరఖాస్తుల ను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు ఔట్సోర్సింగ్ కమిటీ ఛైర్మెన్ పి ఉదయ్ కుమార్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. గతం లో రిజిస్టర్ చేయబడిన అవుట్ సోర్సింగ్ ఏజన్సీలు కూడా మరల దరఖాస్తు చేసుకోవలెననీ తెలిపారు. దరఖాస్తు ఫారములు , నియమ నిబంధనల కొరకు తేది:10.02.2024 నునీడి 24.02.2024 రోజు సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, రూమ్ ఎఫ్25. మొదటి అంతస్తు, జిల్లా కలెక్టర్ కార్యాలయం, నాగర్ కర్నూల్ నందు సంబందిత రుసుము చెల్లించి పొందవచ్చునని, దరఖాస్తు దాఖలు చేయుటకు చివరి తేది 26.02.2024 సాయంత్రం 5.00 గంటల వరకు చేసుకోవాలని తెలియజేశారు. ఇతర వివరములకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి నీ సంప్రదించాలని తెలిపారు.

# ఆక్రమణ ప్రాంతాల్లోనే డెమోలిషన్ డ్రైవ్

**మొదటిపేజీ తరువాయి...**

కొందరు ఆ కట్టడాన్ని మదర్సా అని పిలుస్తున్నట్లు మెజిస్ట్రేట్ వందనా సింగ్ తెలిపారు. అక్కడ ఉన్న అసెట్స్‌లో ఎవరూ ఉండడం లేదని, అందుకే కూల్చివేతను కొనసాగించామన్నారు. చాలా శాంతియుతంగా కూల్చివేత ప్రక్రియ స్టార్ అయ్యిందన్నారు. డెమోలిషన్ డ్రైవ్ ప్రారంభమైన అరగంట తర్వాత.. భారీ సంఖ్యలో జనం అక్కడ గుమ్మికూడినట్లు చెప్పారు. ఆ అల్లరిమూక మున్సిపల్ సిబ్బందిపై దాడి చేసినట్లు వెల్లడించారు. ముందు వచ్చిన ఓ గుంపు రాళ్లతో దాడి చేసిందని, వాళ్లను చెదరగొట్టామన్నారు. ఇక రెండవ గుంపు పెట్రోల్ బాంబులతో అటాక్ చేయడానికి వచ్చినట్లు చెప్పారు. అయినా తమ బృందం మాత్రం ఎవర్నీ రెచ్చగొట్టలేదన్నారు. పోలీసు స్టేషన్‌పై దాడికి వచ్చారని, ఆ సమయంలో అక్కడ ఉన్న సిబ్బంది ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించిందన్నారు. ఆ గ్యాంగ్ సమీపంలో ఉన్న గాంధీ నగర్ ఏరియాకు వెళ్లిందని, అయితే అక్కడ ఎవరికీ ప్రాణనష్టం జరగకుండా చూసుకునే ప్రయత్నాలు చేశామన్నారు. తమకు ఉన్న సమాచారం మేరకు .. హింస వల్ల ఇద్దరు మృతిచెందినట్లు జిల్లా మెజిస్ట్రేట్ వందనా సింగ్ తెలిపారు. పోలీసులు ఎవర్నీ రెచ్చగొట్టలేదన్నారు. హింసలో నలుగురు మృతిచెందగా, 250 మంది గాయపడ్డారు.

# లక్నేపల్లిలో జన్మించిన పాములపర్తి

**హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09:** మాజీ ప్రధాని, దివంగత పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న'ను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఆయన పూర్తి పేరు పాములపర్తి వెంకట నరసింహారావు. తెలంగాణలోని వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921, జూన్ 28న రుక్మాబాయి, సీతారామా రావు దంపతులకు పీవీ జన్మించారు. ఆ తర్వాత పూర్వపు కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాముల పర్తి రంగారావు, రుక్మిణమ్మలు అతన్ని దత్తత తీసుకోవడంతో పాముల పర్తి వెంకట నరసింహారావు అయ్యారు. చదువుల అనంతరం ఆయన రాజకీయాలపై అడుగులు వేశారు. 1951లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో సభ్యుడిగా స్థానం పొందారు. తన రాజకీయ జీవితాన్ని జర్నలిస్టుగా ప్రారంభించి, కాకతీయ పత్రికలో 'జయ' అనే మారుపేరుతో 1950 ప్రాంతంలో ఆర్టికల్స్ రాశారు. 1957లో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థిగా మంథని నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత 1962, 1967, 1972లో వరుసగా విజయం సాధించారు. ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచిన అనంతరం ఆయనకు మంత్రి పదవి దక్కింది. తొమ్మిదేళ్ల పాటు ఆయన న్యాయ, సమాచార, వైద్య, దేవాదాయ శాఖల మంత్రిగా పని చేశారు.

# నీతికి నిజాయితీకి మారుపేరు జబ్బర్ ఖాన్



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09:** నీతికి నిజాయితీకి మారుపేరు పాత్రికే యుడు జబ్బార్ ఖాన్ అని మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రరావు ఆర్ జి త్రీ ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ ఉయ్యాల కుమారస్వామి అన్నారు. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన జబ్బర్ ఖాన్ ఇటీవలే ఉత్తమ విలేఖరిగా అవార్డు అందుకోవడంతో గుండారంలో జబ్బార్ ఖాన్ కు బోకే శాలువాతో అలాగే స్వీట్ తినిపించి గోడ గడియారాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతికి నిజాయితీకి మారుపేరు, ఎవరైనా ఆపదలో ఉంటే నేను ఉన్నానని ఆదుకునే ఆపద్బాంధవుడు, భిన్నత్వంలో ఏకత్వం అనే పదానికి నిదర్శకుడు కుల మత ప్రాంత భేదం లేకుండా, చిన్న పెద్ద వయసుతో తేడా లేకుండా అందరి మన్నలను పొందుతూ, కలుపుగోలుతనం వద్ద ఉందని కుమార స్వామి రామచంద్రరావు పేర్కొన్నారు. తెలంగాణ స్థాయి బిట్ బిట్ అకాడమీ అవార్డు అందుకున్న జబ్బర్ హృదయపూర్వక శుభాకాంక్షల తెలియజేసి పూల బోకే ఇచ్చి, శాలువాతో సత్కరించి, వాల్ క్లాక్, అదేవిధంగా ఐ ఎన్ టి యు సి క్యాలెండర్ బహుకరించి స్వీట్ తినిపించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది జూనియర్ విలేకరులకు ఆదర్శంగా నిలుస్తున్న జబ్బర్ ఖాన్ కు ఈ అవార్డు రావడం ఆనందదాయకమని రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు తీసుకోవాలని వారు ఈ కార్యక్రమంలోసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనం రామచంద్ర రావు , సీనియర్ ఐఎన్టియుసి నాయకులు, ఏగోళపు సత్యనారాయణ గౌడ్, పంజాల వెంకటేశ్వర్లు గౌడ్, అలాగే దుద్దిల్ల శ్రీధర్ బాబు అభిమాన జూనియర్ ఐఎన్టియుసి కార్యకర్తలు, మేకల మారుతి, శ్రీనివాస్, కిరణ్, మహమ్మద్ జుబేరు డ్రిల్ ఆపరేటర్, సుమన్ గౌడ్, మోత్కూరి రాజు, పాల్గొన్నారు.

# ప్రత్యేకహోదా హామీని విస్మరించిన ప్రధాని

## మోడీ తీరుపై కెవిపి ఘాటు విమర్శలు

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09:** మోదీ ప్రభుత్వం ఏపీకు తరతరాలుగా తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ, కేవీపీ రామచంద్ర రావు అన్నారు. శుక్రవారం నాడు కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ.. ఏపీకు పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్నారని.. ఆ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. విభజన చట్టంలో హామీలు అమలు కావాలని శక్తికి మించి తాను పోరాడానని తెలిపారు. మోదీ అమరావతికి పవిత్ర జలాలకు బదులు కలుషిత జలాలు తీసుకొచ్చినట్లుందని ఆరోపించారు. వైసీపీ ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఎవరూ ఏపీకి రాజధాని లేదని మోదీని ప్రశ్నించింది లేదని కేవీపీ రామచంద్ర రావు చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. ఇసుక రవాణా, మద్యంలో వచ్చే ఆర్థిక వనరులు ముఖ్యమంత్రి జగన్‌తో పాటు బీజేపీకు వాటాలు వెళ్తున్నాయని ఆరోపించారు. అన్ని రాష్ట్రాల్లో మంత్రులు, పెద్ద స్థాయి నేతలు అరెస్టవుతారని.. కానీ ఈడీ, ఇన్ కం టాక్స్, మోదీ దృష్టిలో ఏపీ క్లీన్‌గా ఉందని అన్నారు. ఏపీలో మంత్రులు, అధికారులపై చర్యలకు మోదీ అంగీకరించరని దెప్పిపొడిచారు. మోదీ సహకారం లేకుండా ఏపీ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేయగలదా..? అని కేవీపీ రామచంద్ర రావు ప్రశ్నించారు.

పేమెంట్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. ప్రయాణికుల కష్టాలతో పాటు టికెట్ కౌంటర్ దగ్గర రైల్వే సిబ్బంది పడుతున్న బాధలను అర్థం చేసుకుని... ఈ నిర్ణయం తీసుకుంది. రైల్వే టికెట్ కౌంటర్లలో డిజిటల్ చెల్లింపులు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. దీంతో.. ఇకపై టికెట్ కొనేందుకు చిల్లర కోసం వెతుక్కోవాల్సిన పనిలేదు. డిజిటల్ పేమెంట్ ద్వారా టికెట్ కొనుక్కోవచ్చు. అంతేకాదు... రైల్వే కౌంటర్లలో డెబిట్, క్రెడిట్ కార్డులతో చెల్లింపులు చేయొచ్చు. దక్షిణ మధ్య రైల్వే తీసుకున్న ఈ నిర్ణయం... మధ్యతరగతి ప్రజలకు ఊరట నిస్తోంది. సుదూర ప్రాంతాలకు ప్రయాణించాలంటే మధ్యతరగతి వారు ఎంచుకునేది రైలు ప్రయాణమే. అయితే రైలు టికెట్ల బుకింగే కొంచెం కష్టం. ముందస్తు ప్లాన్ ఉండి... 20, 30 రోజుల ముందే టికెట్ బుక్ చేసుకుంటే పర్వాలేదు. లేదంటే చుక్కలే. ఇక టికెట్ టికెట్ బుకింగ్ విషయానికి వస్తే... అవగాహన ఉన్న వాళ్లు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటారు. లేని వాళ్లు... రైల్వేస్టేషన్లలో టికెట్ కౌంటర్ల దగ్గరకు వెళ్లి.. టికెట్ రిజర్వ్ చేయించుకుంటారు. రైల్వే కౌంటర్లకు వెళ్లి... టికెట్ బుక్‌చేసుకోవాలంటే... చేతిలో డబ్బులు

466 పీఓఎస్ మిషన్లు, యూపీఐ క్యూఆర్ కోడ్‌లను అమర్చినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

దాదాపు అన్ని స్టేషన్లలో ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్, అన్‌రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టమ్ కౌంటర్లలో ఈ మిషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిజిటల్ సదుపాయాల్ని బలోపేతం చేయడానికే... రైల్వే టికెట్ కొనుగోలులో నగదు రహిత విధానాల్ని ప్రవేశపెట్టినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ విధానం వల్ల రైల్వే ప్యాసింజర్ల సమయం ఆదా అవుతుందని చెప్పారు. ప్రస్తుతం ప్రజలు యూపీఐ పేమెంట్స్ కోసం గూగుల్ పే, ఫోన్ పే సహా పేటీఎం లాంటి డిజిటల్ చెల్లింపుల అప్లికేషన్స్ వాడుతున్నారు. తాజాగా రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయం అందరికీ అనువుగా ఉంటుంది అధికారులు భావిస్తున్నారు. చిల్లర కష్టాలు తీరడమే కాకుండా.... టిక్కెట్టు తీసుకునే వారి సంఖ్య కూడా పెరుగుతుందని భావిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే తీసుకున్న నిర్ణయంపై రైలు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జనరల్ టికెట్ కూడా డిజిటల్ పేమెంట్ ద్వారా కొనుక్కోవచ్చని... సంబర పడుతున్నారు.

తిరుపతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: రాజ్యసభ ఎన్నికల విషయంలో జగన్ పక్కా వ్యూహంతో అడుగులు వేస్తున్నారు.గత ఏడాది మార్చిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎదురైన ఫలితాలను గుణపాఠంగా చేసుకున్నారు. అందుకే ఈసారి ఆ తప్పిదం జరగకుండా చూసుకోవాలని భావిస్తున్నారు. రాజ్యసభ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులను వైసిపి ప్రకటించింది. వై వి సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, గొల్ల బాబూరావుల పేర్లను ఖరారు చేశారు. ఇద్దరు రెడ్డి సామాజిక వర్గం నేతలను, మరో ఎస్సీ నేతను ఎంపిక చేశారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ ఎస్సీ నేతను రంగంలోకి దించుతున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు తొలుత జగన్ రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేశారు. రాయలసీమలో బలిజ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాసులకు టిక్కెట్ నిరాకరించారు. ఆయన స్థానంలో ఎర్రచందనం స్మగ్లింగ్ ఆరోపణలు, కేసులు

తమ ప్రతాపాన్ని చూపగలరు. అందుకే జగన్ వ్యూహాత్మకంగా ఎస్సీ అభ్యర్థినిరంగంలోకి దించినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే గొల్ల బాబూరావు ఒకసారి తన అసంతృప్తిని ముఖ్యమంత్రి కార్యాలయం ఎదుట వ్యక్తం చేశారు కూడా. మంత్రివర్గం లోకి తీసుకోకపోవడంతో తీవ్ర కలత చెందిన జగన్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనుచిత వ్యాఖ్యలు కూడా చేశారు. దీంతో గొల్ల బాబూరావు కు పాయకరావు పేట టిక్కెట్ ను నిరాకరించారు. అనూహ్యంగా రాజ్యసభకు ఎంపిక చేశారు. మరోవైపు టిడిపి దళిత అభ్యర్థిని రంగంలోకి దించనున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ టికెట్ దక్కని వైసీపీ ఎమ్మెల్యేలు టిడిపి అభ్యర్థి వైపు మొగ్గుచూపితే బాబూరావు ఓడిపోవడం ఖాయం. అదే జరిగితే దళిత అభ్యర్థిని ఓడించారని ప్రచారం ఒకవైపు.. గొల్ల బాబురావు ఇంటికి పంపించామని మరోవైపు వైసీపీ సంతృప్తి పడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఏడో జాబితా టెన్షన్లు

నెల్లూరు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఏడో జాబితాపై కసరత్తు కొనసాగుతోంది. పలు లోక్ సభ, అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికపై సీఎం జగన్ కసరత్తు చేస్తున్నారు. మరికొన్ని స్థానాల్లో అభ్యర్థులను మార్చే యోచనలో వైసీపీ ఉన్నట్లు తెలుస్తోంది. పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు సీఎంవో నుంచి పిలుపు వచ్చింది. పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు సీఎం క్యాంప్ ఆఫీసుకి వెళ్లారు. బాపట్ల ఎంపీ నందిగం సురేశ్ సీఎం క్యాంప్ ఆఫీసుకు చేరుకున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సీఎంవోకు చేరుకున్నారు. వారంతా సజ్జల రామకృష్ణారెడ్డి, సీఎం రాజకీయ కార్యదర్శి ధనుంజయరెడ్డిని కలిశారు.వైసీపీలో అసెంబ్లీ, పార్లమెంటు ఇంఛార్జిల మార్పులకు సంబంధించి ఇంకా కసరత్తు కంటిన్యూ అవుతోంది. ఇప్పటికే 6 లిస్టులు విడుదల చేసింది వైసీపీ. ఎక్కువ శాతం అసెంబ్లీ ఇంఛార్జిలకు సంబంధించి మార్పులు జరిగాయి. పార్లమెంటుకు సంబంధించి ఇప్పటివరకు 15 స్థానాలకు ఇంఛార్జిలను ప్రకటించారు. ఇక, ఏడో లిస్టుకు సంబంధించి కసరత్తు కూడా ప్రారంభించేశారు జగన్. ఎక్కడైతే మార్పులు చేర్పులు చేయాలని అనుకుంటున్నారు ఆ నియోజకవర్గాల ఎమ్మెల్యేలను తాడేపల్లి క్యాంప్ ఆఫీసుకి పిలిపించారు.ఎమ్మెల్యేలతో పాటు కొందరు పార్టీ ఇంఛార్జిలు కూడా తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. పర్చూరు ఇంఛార్జి ఆమంచి కృష్ణమోహన్ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి జగన్ ను కలిశారు. పర్చూరు నుంచి కాకుండా చీరాల నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని ఆయన అధిష్టానాన్ని కోరుతున్నారు. ఒంగోలు పార్లమెంటు ఇంఛార్జిగా ఎవరిని నియమించాలి అనే దానిపై సీఎం జగన్ కసరత్తు చేస్తున్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పిలిపించిన జగన్.. ఈ విషయంపై ఆయనతో మాట్లాడారు. అవనిగడ్డ ఇంఛార్జిగా సింహాద్రి చంద్రశేఖర్ ను జగన్ ఇప్పటికే ప్రకటించారు. అయితే, వయసురీత్యా తాను తిరగలేను కాబట్టి తన కుమారుడు సింహాద్రి రాంచరణ్ కు అవకాశం ఇవ్వాలని జగన్ ను కోరారు చంద్రశేఖర్. దీనికి సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎక్కువగా పార్లమెంట్ స్థానాలపై జగన్ ఫోకస్ పెట్టారు. ఒంగోలు, నెల్లూరు, విజయనగరం, అనకాపల్లి, అమలాపురం పార్లమెంటు నియోజకవర్గాలకు ఇంఛార్జిలను ప్రకటించాల్సి ఉంది. బాపట్ల లోక్ సభ స్థానంలోనూ మార్పులు చేసేందుకు జగన్ నిర్ణయించారు.ఇందులో భాగంగా బాపట్ల ఎంపీ నందిగం సురేశ్ ను క్యాంప్ ఆఫీసుకి పిలిపించారు. వచ్చే ఎన్నికల్లో నందిగం నుంచి సురేశ్ కు అవకాశం లేదని ఇప్పటికే ఆయనకు చెప్పినట్లు సమాచారం. సురేశ్ స్థానంలో ఇటీవలే పార్టీలోకి వచ్చిన రావెల కిషోర్ బాబు లేదా మెరుగు నాగార్జునను బాపట్ల లోక్ సభ ఇంఛార్జిగా ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యాక వైసీపీ ఏడో జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది.

## వైభవంగా మామిడిపల్లి లో జాతర

సిరిసిల్ల యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: మాఘ అమావాస్య సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత దేవాలయమైన కోనరావుపేట మండలం మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. స్వామివారిని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ దేవస్థానం మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని దత్తత తీసుకున్నప్పటినుండి ఆలయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, గ్రామ కమిటీ వారు సైతం అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని లోకకళ్యాణార్థం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాల వల్ల రాష్ట్రంలో దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుకున్నానని, రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత తీర్చిదిద్దామన్నారు.

# ఇక హైదరాబాద్ ఎఐ సిటీ



హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: తెలంగాణ గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో చాలా అంశాలపై క్లారిటీ ఇచ్చారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై టీజర్ లాంటి అప్‌డేట్స్ ఇచ్చారు. భవిష్యత్‌లో చేపట్టబోయే పనులను తన ప్రసంగంలో తమిళిసై వివరణ ఇచ్చారు. అలాంటి వాటిలో ముఖ్యమైంది ఏఐ సిటీ. ఉమ్మడి రాష్ట్రంలో 1990 వరకు హైదరాబాద్ అంటేనే ఛార్మినార్, గోల్కొండ వంటి చారిత్రాత్మక కట్టడాలు గుర్తుకు వచ్చాయి. ఆ తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. చంద్రబాబు హయాంలో ఐటీకి ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రత్యేక సిటీ రూపాంతరం చెందింది. దాన్ని సైబరాబాద్‌గా పిలవడం మొదలు పెట్టారు. ఇలా హైదరాబాద్ లో మరో సరికొత్త నగరం ఆవిష్కృతమైంది. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దాన్ని అదే స్థాయిలో అభివృద్ధి చేస్తూ వచ్చారు. సైబరాబాద్ విస్తరిస్తూనే ఉంది. మారుతున్న టెక్నాలజీతోపాటు నగర పరిధి కూడా మారాల్సి వచ్చింది. అందుకే దీన్ని మరింతగా విస్తరించి సరికొత్త నగరాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించినట్టు గవర్నర్ తన ప్రసంగంలో తెలియజేశారు. గవర్నర్ ప్రసంగంలో ఏమన్నారంటే..." నా ప్రభుత్వం కొత్త సాంకేతికతను ముఖ్యంగా కృత్రిమ మేధా శక్తిని వినియోగించుకోవాలని దృఢ నిశ్చయంతో ఉంది. ప్రపంచ అగ్రగామి సంస్థలు, అలాగే జాతీయ సాంకేతిక కంపెనీలను తమ కృత్రిమ మేధా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆహ్వానించడం ద్వారా దేశంలోనే హైదరాబాద్‌ను, తెలంగాణను కృత్రిమ మేధస్సుకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. మా ప్రభుత్వం కృత్రిమ మేధా సిటీని 50-100 ఎకరాల్లో ఏర్పాటు చేస్తుంది. నేడు మన సమాజంలో డిజిటల్ అనుసరణ శరవేగంగా జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం డిజిటల్ అవకాశాల నుంచి పూర్తిగా ప్రయోజనం పొందడమే కాకుండా కొత్త సాంకేతికతలలో దేశంలోనే అగ్రగామిగా ఎదగవలసిన అవసరం ఉంది. ఇంటర్నెట్‌ను ఒక ప్రాథమిక హక్కుగా ప్రవేశ పెట్టడం అనేది, మా ప్రభుత్వం చేపట్టబోయే ముఖ్యమైన కార్యక్రమాల్లో ఒకటి. కేవలం డిజిటల్ మౌలిక సదుపాయాలను సృష్టించడమే కాకుం డా సమాజంలోని అనని వర్గాలకు కనీస ధరలకే అందుబాటులోకి తేవడంపై దృష్టి పెట్టబోతున్నాం. ప్రతి కుటుంబం వేగవంతమైన డిజిటల్ అనుసరణ అవకాశాల ద్వారా వచ్చే ప్రయోజనం పొందేందుకు ఒక సార్వజనీన సమగ్ర డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాన్ని మా ప్రభుత్వం అమలు చేస్తుంది అని అన్నారు.


## వైభవంగా మామిడిపల్లి లో జాతర

సిరిసిల్ల యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: మాఘ అమావాస్య సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత దేవాలయమైన కోనరావుపేట మండలం మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. స్వామివారిని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ దేవస్థానం మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని దత్తత తీసుకున్నప్పటినుండి ఆలయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, గ్రామ కమిటీ వారు సైతం అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని లోకకళ్యాణార్థం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాల వల్ల రాష్ట్రంలో దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుకున్నానని, రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత తీర్చిదిద్దామన్నారు.


# 16 ప్రాంతాల్లో ఫ్రీ వైఫై...



హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర. నాలుగు రోజుల పాటు సాగనున్న ఈ జాతరకు దేశ, విదేశాల నుంచి దాదాపు కోటి మంది వరకు భక్తుల వరకు వస్తారని అంచనా.ములుగు జిల్లాలోని అటవీ ప్రాంతంలో జరిగే ఈ జాతరలో కమ్యూనికేషన్ సేవలు ఎంతో ముఖ్యం కానున్నాయి. సెల్ ఫోన్ సిగ్నల్స్ నుంచి ఇంటర్నెట్, వైఫై సేవలు చాలా కీలకం కాగా.. సరైన సిగ్నలింగ్ వ్యవస్థ లేక అక్కడికి వెళ్లే భక్తులకు తరచూ ఇబ్బందులు తలెత్తుతుంటాయి.దీంతో ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) మేడారం మహాజాతరలో మెరుగైన సేవలందించేందుకు సిద్ధమైంది. జాతరలో సిగ్నలింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు భక్తులకు ఉచిత వైఫై సేవలందించేందుకు కసరత్తు చేస్తోంది.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే 16 ప్రధాన ప్రాంతాల్లో అక్కడి జనాలంతా ఉచితంగా వైఫై సేవలు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు మేడారం మహాజాతరలో ఇప్పటికే యాక్షన్ స్టార్ట్ చేసింది.మేడారం మహాజాతర అటవీ ప్రాంతం నడి మధ్యలో జరుగుతుంది. ఇక్కడి భక్తులకు సేవలందించేందుకు ప్రైవేటు సంస్థలకు చెందిన ఒకట్రెండు టవర్లు ఉండగా.. బీఎస్ఎన్ఎల్ గతంలోనే ఐదు చోట్లా టవర్లను ఏర్పాటు చేసింది.వరంగల్ నుంచి మేడారం వెళ్లే మార్గంలోని పస్రా, వెంగళాపూర్, ప్రాజెక్టునగర్, నార్లాపర్, మేడారం ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద పర్మినెంట్ స్ట్రక్షర్లు ఏర్పాటు చేసింది. వనదేవతలను దర్శించుకునే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో అక్కడ సిగ్నలింగ్ సమస్యలు తలెత్తుతున్నాయి.వరంగల్ నుంచి మేడారం వరకు సెల్ ఫోన్, ఇంటర్నెట్ కనెక్టివిటీకి ఎలాంటి ఇబ్బందులు, అవరోధాలు తలెత్తకుండా మరో తొమ్మిది చోట్లా తాత్కాలిక టవర్లను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. వరంగల్ నుంచి మేడారం వరకు సిగ్నల్స్ అంతరాయం కలగకుండా గట్టమ్మ ఆలయం నుంచి మేడారం వరకు వీటిని అమర్చే ప్రయత్నాల్లో ఉంది.ఇందులో ములుగు సమీపంలోని గట్టమ్మ ఆలయం, ఊరట్టం క్రాస్ రోడ్డు, కొత్తూరు, రెడ్డిగూడెం, జంపన్నవాగు, కాజ్ వే, మేడారం సమ్మక్క గద్దెలు, ఆర్టీసీ బస్టాండ్, గెస్ట్ హౌజ్ వద్ద ఈ తాత్కాలిక టవర్లను ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు దానిని సంబంధించిన పనులు పూర్తయినట్లుగా బీఎస్ఎన్ఎల్ అధికారులు చెబుతున్నారు. ఈ టవర్ల ద్వారా 2జీ, 3జీ సేవలు నిరంతరాయంగా అందించనున్నట్లు పేర్కొంటున్నారు. భక్తులకు ఇంటర్నెట్ సేవలను అరచేతిలోకి తెచ్చేందుకు బీఎస్ఎన్ఎల్ మేడారం మహాజాతరలో 16 చోట్లా హాట్ స్పాట్ సేవలను అందుబాటులోకి తెచ్చే పనులు చేపడుతున్నారు. ఈ మేరకు ములుగు ఎంట్రన్స్ లోని గట్టమ్మ గుడి, కొత్తూరు రోడ్, కొత్తూరు స్కూల్, ఊరట్టం క్రాస్ రోడ్డు, కాజ్‌వే, రెడ్డిగూడెం స్కూల్, హరిత హోటల్, నార్లాపూర్, ఇంగ్లిష్ మీడియం స్కూల్, ఐటీడీఏ గెస్ట్ హౌస్, బస్టాండ్, వాచ్ టవర్, ఆసుపత్రుల వద్ద ఒక్కొక్కటి, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, మేడారం అమ్మవారి గద్దెల ప్రాంతాల్లో హాట్ స్పాట్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు.ఆయా సెంటర్ల వద్ద పనులు కూడా పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ హాట్ స్పాట్ సెంటర్లకు వంద అడుగుల లోపు ఏ నెట్ వర్క్ వినియోగదారులైనా సులభంగా లాగిన్ అయి వైఫై సేవలు వినియోగించుకోవచ్చు. 10 నుంచి 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో వన్ జీబీ వరకు డేటా వాడుకోవచ్చు.గత జాతర సమయంలో ప్రభుత్వం ఈ ఉచిత వైఫై సేవల కోసం సుమారు రూ.20 లక్షల వరకు కేటాయించగా.. ఈసారి కూడా అంతే నిధులతో సేవలందించేందుకు ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.మహాజాతర మేడారంలో ఈ నెల 15వ తేదీ నుంచి బీఎస్ఎన్ఎల్ వైఫై సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు జాతర జరగనుండగా.. జాతర పూర్తిగా ముగిసే 25వ తేదీ వరకు వైఫై సేవలు అందుబాటులో ఉండనున్నాయి.బీఎస్ఎన్ఎల్ కు సంబంధించిన అన్ని రకాల సేవలను పర్యవేక్షించేందుకు మూడు టీములను కూడా ఏర్పాటు చేశారు. ఆయా బృందాల్లో 20 మంది అధికారులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ కనెక్టివిటీ, సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించనున్నారు.మేడారం జాతరలో ఫ్రీగా బీఎస్ఎన్ఎల్ సిమ్ములు కూడా అందజేయనున్నారు. వాటిని రూ.249 ప్లాన్ తో రీఛార్జ్ చేసుకుంటే 45 రోజుల పాటు ప్రతి రోజు 2 జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్లు, అన్ లిమిటెడ్ ఔట్ గోయింగ్, ఇన్ కమింగ్ కాల్స్ సేవలు పొందవచ్చని అధికారులు చెబుతున్నారు.

# నామినేటెడ్ ఆశలు

మెదక్ :అధికారాన్ని అడ్డుపెట్టుకోవాలని పదేళ్లు.. ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ అలియాస్ బీఆర్ఎస్ ఇప్పుడు అదే అధికారం అడ్డుపెట్టుకు కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాలతో ఇబ్బందులు పడుతోంది. కాంగ్రెస్ పార్టీ వేస్తున్న గాలానికి గులాబీ నేతలు ఒక్కొక్కరుగా చిక్కుతున్నారు. తాజాగా పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్‌నేత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరో ఇద్దరు ఎంపీలు కూడా చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా లైన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా, కాంగ్రెస్‌లో నామినేషన్ పదవులపై అనేకమంది ఆశలు పెట్టుటకున్నారు. 56 నామినేషన్ పోస్టుల భర్తీ ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్‌గా మారింది. అయితే ఆయన తను ఇబ్బంది పడకుండా భారాన్ని అధిష్టానంపైనే వేస్తున్నారు. ఎవరికి పదవి అంటే వారికి ఇవ్వడానికి సిద్ధం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈమేరకు పిబ్రవరి 5న ఢిల్లీ వెళ్లిన సీఎం ఈ విషయమై అధిష్టానంతో చర్చించినట్లు తెలుస్తోంది.నామినేటెడ్ పదవి ఆశిస్తున్న వారిలో దాదాపు వంద మంది వరకు ఉన్నారు. కానీ ఉన్న పదవులు 56 మాత్రమే. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేశ్‌రెడ్డి, ఎస్సీసెల్ చైర్మన్ ప్రీతమ్, ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయి, ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, ప్రొటోకాల్ చైర్మన్ వేణుగోపాల్ తదితరులు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. వీరితోపాటు పీసీసీ కార్యదర్శులు, చరణ్ భవనీరెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి, యెన్నం శ్రీకాంత్‌రెడ్డి, చిలక మధుసూదన్‌రెడ్డి, కైలాశ్‌నేత, వెంకటేశ్వర్లు, వెంకటే శ్‌యాదవ్, బచన్‌కుమార్, శ్రీకాంత్‌యాదవ్, కొత్తగా పార్టీలో చేరే ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా పదవులు ఆశిస్తున్నారు. కాంగ్రెస్‌లో సుదీర్ఘంగా పనిచేస్తున్నవారు కూడా పదవులపై ఆశతో ఉన్నారు. వీరికి కూడా 56 పదవుల్లోనే సర్దుబాటు చేయాల్సిన పరిస్థితి. మరి కాంగ్రెస్ రాష్ట్ర, జాతీయ నాయకత్వం వీరిని ఎలా సర్దుబాటు చేస్తుందో చూడాలి.

విస్తరణ అధికారులు పంటల నమోదు చేస్తున్నారు. ఇప్పటి వరకు వరి పంట-1450 ఎకరాల్లో, మొక్కజొన్న-160 ఎకరాలు సాగులో ఉంది. విస్తరణ అధికారి ఏఈఓ-శ్రీనిధి, రైతులు పాల్గొన్నారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు

## సిఐడి ఛార్జ్‌షీటును తిరస్కరించిన ఎసిబి కోర్టు

విజయవాడ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో సీఐడీ వేసిన ఛార్జిషీట్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. సీఐడీ అధికారులు గురువారం ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేశారు. ఈ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారాయణ, లింగమనేని రమేష్, రాజశేఖర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహా మరికొందరిని నిందితులుగా పేర్కొన్నారు. అయితే శుక్రవారం ఈ కేసుపై జరిగిన విచారణలో సీఐడీ చార్జిషీట్‌ను కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. చార్జిషీట్ వేయాలంటే సెక్షన్ 19 ప్రకారం అనుమతి తప్పనిసరి అని పేర్కొంది.

ఇబ్బందికి గురి చేసే నులిపురుగులు తయారు కావడానికి ప్రధాన కారణం పరిశుభ్రత పాటించక పోవడమే అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ అచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు. నులిపురుగులతో ఒక్కోసారి ప్రాణాంతకమైన సమస్యలు కూడా వస్తాయి. రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే కారణం అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

సంవత్సరం పిల్లవాడి నుండి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారు. నులిపురుగులు, కొరడా పురుగులు, కొంకి పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు లాంటివి మన పొట్టలు చేరి అనేక రోగాలకు కారణం అవుతుంటాయి. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది ఫిబ్రవరి 10వ తారీఖున దేశవ్యాప్తంగా నేషనల్ డి వార్మింగ్ డే (జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం) గా జరుపుకుంటారు అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

పిల్లల్లో తలెత్తే సమస్యలు: రక్తహీనత, ఆకలి మందగించడం, శారీరకంగా బలహీనులు కావడం, కడుపునొప్పి, వికారముగా ఉండడం, వాంతులు, విరోచనాలు, మలములో రక్తం రావడం, మానసిక అందోళన వంటి అనేక రకాల సమస్యలకు నులి పురుగులు కారణమవుతాయని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

ఎలా వ్యాపిస్తాయి అంటే: నులిపురుగుల గుడ్లు మలము ద్వారా బయటకు వచ్చి మట్టిని కలుషితం చేస్తాయని, ఈ గుడ్లు మట్టిలో లార్వాలుగా ఉంది చెందుతాయని లిల్లీ మేరి అన్నారు. పిల్లలు మట్టిలో

పాటించడం ద్వారా పిల్లల్లో నులిపురుగులు పెరగకుండా జాగ్రత్త పడవచ్చని ముఖ్యంగా పిల్లలకు అల్బెండజోల్ మాత్రం తప్పనిసరిగా వేయాలని, ఈ మాత్రలను పంపిణీకై ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు అనగా ఫిబ్రవరి 10 మరియు అగస్టు 10వ తేదీల్లో ప్రత్యేకంగా గ్రామాలల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందని, ఒకటి నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు ఏవైనా కారణాలతో పాఠశాలలకు వెళ్ళని పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలోనూ, 6 నుండి 19 సంవత్సరాల పిల్లలకు వారు చదువుకునే పాఠశాల ల్లో ప్రభుత్వ వైద్య సిబ్బంది అధ్వర్యంలో ఈమాత్రలు వేస్తారని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

మాత్రలతో ప్రయోజనాలు ఎన్నో: ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవడంతోపాటు వైద్యుల సూచనకు అనుగుణంగా అల్బెండజోల్ మాత్రలను క్రమం తప్పకుండా వెయ్యడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ప్రధానంగా నులిపురుగుల భారి నుండి పిల్లలను కాపాడవచ్చు. రక్తహీనత,,పోషకాహార లోపము వంటి సమస్యలు అధిగమించవచ్చు. పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది. శారీరక, మానసిక పెరుగుదలతో పాటు వికాసం పెంపొందుతుంది. పనిచేయగలిగే సామర్థ్యం పెరుగుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు గల వారికి మాత్రలు వేయరాదని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

తీసుకోవలసిన జాగ్రత్తలు: జాగ్రత్తలు తీసుకుంటే నివారించవచ్చని, తల్లిదండ్రులు తమ పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సహాయ ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదు. భోజనం చేసే ముందు చేతులు కాళ్లు, చేతులు కడుక్కోవాలి.

బయటకు వెళ్లేటప్పుడు చెప్పులు ధరించేలా చూడాలి. పెరిగిన గోళ్ళను ఎప్పటికప్పుడు తొలగించాలి. చేతి వేళ్లలో మట్టి లేకుండా ఉంచుకోవాలి. పరిశుభ్రమైన నీటిని తాగాలి. వేడి అహారం తీసుకోవడంతో పాటు అహారంపై ఎప్పుడు కప్పి ఉంచాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

ప్రధాన ఉపాధ్యాయులకు సూచనలు:నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులు అన్నీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగు సలహాలు, సూచనలు అందిస్తారని మాత్రను వేయడానికి వచ్చే ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. విద్యార్థులు మాత్రను నేరుగా మింగకుండా చప్పరించిన తర్వాత మిగిలిన మాత్రను మింగేలా చూడాలని లిల్లీ మేరీ అన్నారు. 6 నుంచి 18 సంవత్సరాల లోపు వారికి పూర్తి మాత్రను ఆరేళ్లలోపు వారికి సగం మాత్రను వేయాలని, సమీపంలోని ఆరోగ్య కేంద్రం ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని, కడుపులో నులిపురుగులు ఎక్కువగా ఉండే విద్యార్థులకు వాంతులు, విరోచనాలు, తలనొప్పి, కడుపునొప్పి వంటి ప్రతికూల పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని, అయితే వీటి వల్ల ఎలాంటి నష్టముండదని, వారిని కేవలం నీడలో కూర్చోబెడితే సరిపోతుంది అని, మాత్ర గొంతులో ఇరుక్కుపోయిన సందర్భంలో వారిని తొడలపై కూర్చోబెట్టుకొని వీపుపై మాత్ర బయటకు వచ్చేవరకు తట్టాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

# అడ్డదారి తొక్కుతున్న టెక్నాలజీ

డీప్ ఫేక్.. ఇప్పుడు దేశాన్ని కుదిపేస్తున్న ప్రధాన అంశం. టాప్ సెలబ్రిటీల నుంచి సామాన్య ప్రజలు దీని బారిన పడుతున్నారు. సెలబ్రిటీల ఫొటోలు మార్ఫింగ్ చేయడం, వీడియోల్లో ఫేస్‌ను మార్చి అశ్లీలంగా చూపించడం, వాయిస్‌ను మార్చి ఆన్ లైన్ గేమింగ్ వంటి ప్లాట్ ఫామ్స్‌ను ప్రమోట్ చేయడం వంటివి చేస్తున్నారు. ప్రధాన మంత్రి నుంచి పల్లెల్లో నివసించే సామాన్య పౌరుల దాకా ఈ డీప్ ఫేక్ బాధితులుగా మిగులుతున్నారు. ఏఐ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినాక డీప్ ఫేక్‌ల బెడద నిత్యకృత్యమైంది. ఏఐ సాంకేతికతను ఉపయోగించి సెలబ్రిటీల ఫేస్‌లను చాలా సులభంగా మార్ఫింగ్ చేస్తున్నారు. ముఖంతో పాటు హావభావాలు, ముఖ కవలికలను అచ్చు గుద్దినట్టు దించేస్తున్నారు. దీంతో ఒరిజినల్ వీడియోలకు ఫేక్ వీడియోలకు కొంచెం కూడా తేడా లేకుండా చేస్తున్నారు. వాయిస్‌లను సైతం ఒరిజినల్‌గా మాట్లాడినట్టే సృష్టిస్తున్నారు. ఈ టెక్నాలజీని క్రియేటివ్, ఎంటర్‌టైన్‌మెంట్ కోసం రూపొందించారు. అసాధ్యం అయిన వాటిని ఈ టెక్నాలజీతో సుసాధ్యం చేసి చూపించవచ్చు. యమదొంగ అనే సినిమాలో సీనియర్ ఎన్టీఆర్ వచ్చి జూనియర్ ఎన్టీఆర్ తో స్టెప్పులు వేశాడు. ఇలా చాలా మంది నటీనటులు చనిపోయాక తెరపై తళుక్కున మెరిశారు. ఇదంతా డీప్ ఫేక్ ద్వారానే సాధ్యమైంది. వీటిని మంచి కోసం వాడినంత వరకు బాగానే ఉంటుంది. కానీ చాలా మంది కేటుగాళ్లు దీన్ని అసరాగా చేసుకుని ఏఐ టెక్నాలజీని ఉపయోగించి అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మంచికోసం తయారు చేసిన ఏఐ టెక్నాలజీని ఇతరులను మోసం చేయడానికి, సంస్థలు, ప్రభుత్వాలను మోసం చేయడానికి వినియోగిస్తున్నారు అధ్యక్షుడు జో బైడెన్ 2020 ఎన్నికల సమయంలో పలుమార్లు డీప్ ఫేక్ బారిన పడ్డారు. మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, డొనాల్డ్ ట్రంప్ సైతం డీప్ ఫేక్ మాయాజాలంతో ఇబ్బందులు పడ్డారు. యుద్ధ సమయంలో పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సైతం సంచలన ప్రకటనలు చేసినట్లు ఈ ఫేకర్లు చాలా పుకార్లే సృష్టించారు. ఆ మధ్య ఒక జర్నలిస్టు బిల్ గేట్స్‌ను చాలా సీరియస్‌గా ప్రశ్నలు అడిగి ఇబ్బందులు పెట్టినట్లు సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అయింది. అది కూడా డీప్ ఫేక్ మాయాజాలమే. ఇటీవల చాలా మంది బాలీవుడ్, టాలీవుడ్ సెలబ్రిటీలు వివిధ రకాల బ్రాండ్లను ప్రమోట్ చేస్తున్నట్లు వస్తున్న వార్తలన్నీ డీపీ ఫేక్ గాళ్లు చేసిన ఘన కార్యాలేడీప్ ఫేక్‌ను అరికట్టడానికి ప్రత్యేకమైన చట్టాలు తేవాల్సిన అవసరం ఉంది. బలమైన చట్టం లేకుంటే డీప్ ఫేక్‌ను తయారు చేసేవాళ్లు మరింత విచ్చలవిడిగా రెచ్చిపోయే ప్రమాదం ఉంది. దీని ప్రభావం అన్ని వ్యవస్థలపై తీవ్రంగా పడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐటీ చట్టంలోని 66డి, 67, 67ఎ కింద కంప్యూటర్ ద్వారా మోసం చేయడం, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించడం అనే నేరాలకు జైలు శిక్ష, భారీ జరిమానాలు విధించవచ్చు. ఐపీసీ సెక్షన్ 500 కంద పరువు నష్టం కలిగించినందుకు శిక్షించవచ్చు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే డీప్ ఫేక్ ఘటనలను అదుపు చేయడానికి కఠిన చట్టాలు తీసుకురావాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ఒక వీడియో, ఫొటో, స్పీచ్ చూడగానే దాన్ని నిశితంగా పరిశీలించాలి. ఫేక్ కంటెంట్ అని అనుమానం ఉంటే దాన్ని ఇతరులకు ఫార్వర్డ్ చేయకూడదు. అలాంటి మీ మొబైల్‌కు వస్తే వెంటనే డిలీట్ చేయాలి. వ్యక్తిగత ఆడియో, వీడియోలను ఇతరులకు పంపకూడదు. బ్యాంకు ఖాతాలు, లావాదేవీలు, అకౌంట్ నంబర్లను ఫోన్లలో ఎవరికీ చెప్పకూడదు. మీ ఫోన్ నుంచి సింగిల్‌గా ఉన్న ఫొటోలు షేర్ చేయకపోవడం మంచిది. మీ సోషల్ మీడియా అకౌంట్లకు డీపీలుగా మీరు సింగిల్‌గా ఉన్న ఫొటోలు పెట్టుకోకూడదు.

# పులుల హత్య తరవాత అధికారుల అప్రమత్తం

## సమీప గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం అడవుల జోలికిరాకుండా సూచలను

ఆదిలాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: అడవుల సంరక్షణపై అధికారులు రంగంలోకి దిగి సమీప గ్రామస్థులను చైతన్యం చేస్తున్నారు. వారే రక్షకులగా ఉండాలని సూచిస్తున్నారు. ఇటీవల పులలపై విషప్రయోగం జరిగిన నేపథ్యంలో అలాంటి చర్యలకు పాల్పడకుండా హెచ్చరిస్తున్నారు. అడవిలో పోడు వ్యవసాయం, కలప స్మగ్లింగ్ కోసం విలువైన చెట్లను నరికివేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. అడవులను నరికివేస్తూ పోతే రాజస్థాన్ రాష్ట్రంలా చివరకి ఎడారులే మిగులుతాయన్నారు. అడవులను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. అడవుల్లో సంచరించే జంతువులను వేట పేరుతో చంపుతున్నారని, జంతువులు కూడా స్నేహభావంతో మెదులుకుంటాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచిస్తున్నాచారు. అడవులను, అడవి జంతువులను సంరక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని అన్నారు. అడవుల పరిస్థితి, ప్రభుత్వం చేపడతున్న చర్యలు, కలప స్మగ్లింగ్‌పై కొత్తగా వచ్చిన చట్టాలను గురించి డీఎఫ్‌వో వివరించారు. కలప స్మగ్లింగ్‌ను అరికట్టి అడవులను కాపాడుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఇదే క్రమంలో జిల్లాలో కలప అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో అరు కొత్త చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి సాయుధ పోలీసుల సహకారంతో అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీంతో కొన్ని రోజులుగా కలప రవాణాకు అడ్డుకట్ట పడినట్లయింది. కొన్ని సంవత్సరాలుగా చెట్లను నరికివేస్తూ కలపస్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారు. కొందరు సామిల్ వ్యాపారులకు స్థానికులు లారీలు, వ్యాన్‌లలో కలపను తరలిస్తున్నారు. దట్టమైన అడవులు ఉండగా.. వీటిలో విలువైన టేకు చెట్లు ఉన్నాయి. ఈ గ్రామాలకు చెందిన పలువురు కలప నరికివేత ప్రధాన వృత్తిగా ఎంచుకున్నారు. వీరిలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉంది. చదువుకోకపోడవడంతో పాటు వారి పిల్లలను సైతం చదివించడానికి ఇష్టపడడం లేదు. దీంతో పిల్లలు పెద్దయిన తర్వాత తమ కుటుంబ సభ్యులతో పాటు చెట్ల నరికివేతకు పాల్పడుతున్నారు. ఫలితంగా దట్టమైన అడవులు అంతరించి పోతున్నాయి. అడవులు అంతరించి పోకుండా అధికారులు అవసరమైన అన్ని చర్యలూ తీ సుకుంటున్నారు. ఇందులో భాగంగా అడవులకు సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు కలపను నరికివేయకుండా హెచ్చరికలు చేస్తున్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వ్యవసాయ, అటవీ, మైనార్టీ, విద్యాశాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యాక్రమాలు నిర్వహించనున్నారు. యువకులకు వృత్తి పరమైన శిక్షణ తాపీమేస్త్రీ, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, వెల్డింగ్, కుట్టుశిక్షణ లాంటి వాటిల్లో శిక్షణ ఇస్తారు. వైద్య ఆరోగ్యశాఖ వారితో పలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. వారికి వ్యవసాయపరంగా అవసరమైన సహాయ, సహకారాలు అందించనున్నారు. ఈ అవకాశాలన్ని వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

# ఆర్థిక సంక్షోభంలో ధృఢ నిర్ణయాలు

## నేటి సంక్షోభాన్ని మించి ఎదుర్కొన్న పివి దేశానికి మహర్దశ పట్టించిన మహానుభావుడు

న్యూఢిల్లీ, :ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటికి దేశాన్ని కుదిపి వేస్తున్న అర్థిక సంక్షోభాన్ని చాకచక్యంగా పరిష్కరించి, దేశానికి బంగారు బాట వేసిన ధీశాలి పివి నరసింహారావు. దేశానికి అవసరమైన అర్థిక,రాజకీయ సంస్కరణ లతో ముందుకు సాగిన రాజనీతిజ్ఞుడు పీవీ. అయన పాలనా ఫలితాలు, ఫలాలు నేటికీమనమంతా అనుభవి స్తూనే ఉన్నాం. వాటి నుండి పాఠాలు నేర్చుకోవడంలో మాత్రం వెనకబడి ఉన్నాం. భారత రాజకీయాలకు కొత్త అర్థాలు చెప్పి..దేశం కోసం పనిచేయడమే కర్తవ్యంగా భావించిన సదా స్మరనీయుడు మన పివి. భారత రాజకీయ, అర్థిక, సామాజిక వ్యవస్థ సుస్థిరతకు ఆయన అందించిన విలువైన నాయకత్వం సదా స్మరణీ యం. యావత్ ప్రపంచం కరోనా సంక్షోభం ఎదుర్కొంటున్న ప్రస్తుత పరీక్షా కాలంలో సామాన్య మానవుడి మనుగడే ప్రశ్నార్థక మవుతున్నది. కరోనా సంక్షోభ సమయంలో, అర్థిక వ్యవస్థ గాడి తప్పుతున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరికీ పీవీ అర్థిక సంస్కరణలే గుర్తుకు వస్తాయి. అర్థికవేత్త మన్మోహన్‌సింగ్‌ను తీసుకుని వచ్చి అయన ద్వారా తన అలోచనలను అమలు చేయించి దేశానికి దిశను చూపారు. అదే మన్మోహన్ పదేళ్ల కాలం దేశాన్ని ఏలినా అంతటి ప్రతిభ కనబర్చలేక పోయారు. కేవలం పివిని విస్మరించడం వల్ల వచ్చిన విమర్శలను తట్టుకు నేందుకు మాత్రమే సోనియా మన్మోహన్‌ను తెరపైకి తెచ్చి తన కుటిల రాజకీయాలను నడిపారనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. రాజనీతిజ్ఞత, అర్థిక సంస్కరణాభిలాష అన్నవి ప్రతిభ ఉండి అమలు చేయగల ధైర్యం ఉన్న నేతకు మాత్రమే సొంతం. అందుకే పీవీని స్మరించుకోవటం మన కర్తవ్యమే కాకుండా బాధ్యత కూడా.

# రాజ్యాంగ నిర్దేశానికి విరుద్ధం !




దేశంలో ఏకరూప పౌర స్మతిని తెచ్చిన మొదటి రాష్ట్రంగా బిజెపి ఏలుబడిలోని ఉత్తరాఖండ్ నిలిచింది. మంగళవారం నాడు ఈ అంశాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడం, బుధవారం నాడు ఆమోదించేయడం?అంతా అగమేఘాల మీద జరిగిపోయింది! ఇందులోని అనేక అంశాలపై చర్చించాలని, సెలక్షన్ కమిటీకి పంపాలని ప్రతిపక్షాలు చేసిన విజ్ఞప్తిని పాలకపక్షం పెడచెవిన పెట్టింది. వాస్తవానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యుసిసిని తీసుకురావటానికి చాలా ఏళ్లుగా ప్రయత్నం చేస్తోంది. మతపరమైన ఎజెండాతో ముడిపడి ఉన్న మూడు అంశాలు దానికి తొలినుంచీ ఉన్నాయి. అవి : అయోధ్య, జమ్ము కాశ్మీర్ స్వయంప్రతిపత్తికి సంబంధించిన 370 అర్టికల్ రద్దు, దేశంలో ఏకరూప పౌరస్మ ?తిని తేవడం. ఏకాభిప్రాయ సాధన కన్నా బలవంతపు రుద్దుడే తన బాణీగా పెట్టుకున్న బిజెపి, మొదటి రెంటినీ సాధించి, ఇప్పుడు యుసిసిపై దృష్టిని సారించింది. దేశంలోని ప్రజలందరికీ ఒకే రకమైన చట్టం ఉండాలని, కానీ, ముస్లిములకు వేరేగా ఉందని విద్వేషపూరిత ప్రచారాన్ని కాషాయ పరివారం కుమ్మరిస్తూ ఉంటుంది. వాస్తవానికి దేశంలో ఏ పౌరుడికైనా నేరశిక్షాస్మ ?తి ఒక్కటే! కులంతో, మతంతో, లింగంతో, ప్రాంతంలో సంబంధం లేకుండా నేరస్తులు ఎవరికైనా ఒకే రకమైన శిక్షను విధించే ఉమ్మడి చట్టాలు ఉన్నాయి. అందులో ఏ మతానికీ, కులానికీ మినహాయింపులు ఉండవు. కానీ, వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం వంటి వ్యక్తిగత అంశాల్లో అయా తరగతుల నేపథ్యాలను, విశ్వాసాలను అనుసరించి 'పర్సనల్ లా'లు ఉన్నాయి. ఇవి ముస్లిములకు మాత్రమే కాదు; హిందువులకూ వారి సంప్రదాయాలను బట్టి నిర్మితమయ్యాయి. వీటిపై రాజ్యాంగ నిర్మాణ సమయంలోనే విస్తారమైన చర్చ జరిగింది. వ్యక్తుల విశ్వాసాల్లోకి, జీవిత సంబంధాల్లోకి రాజ్యం దూరకూడదని, బలవంతంగా 'ఒక మూస పద్ధతి'ని అమలు చేయకూడదని రాజ్యాంగ నిర్మాణకర్తలు అభిప్రాయపడ్డారు. యుసిసిని తేవటానికి ముందు అయా తరగతుల ప్రజల్లో అర్థిక, సామాజిక, లింగ సమానత్వాన్ని సాధించాలని, ఏకాభిప్రాయాన్ని నిర్మించాలని సూచించారు. కానీ, అటువంటి ప్రజాతంత్ర ప్రక్రియ ఏదీ చేపట్టకుండానే హడావిడిగా యుసిసిని ముందుకు తేవడం వెనుక ఉద్దేశం- మైనార్టీల పట్ల విద్వేషం రెచ్చగొట్టడం, మెజార్టీల ఓట్లను కొల్లగొట్టటం తప్ప మరొకటి కాదు. 2018లో మోడీ ప్రభుత్వం నియమించిన 21వ లా కమిషన్ రాజ్యాంగ కర్తల నిర్దేశానికి అనుగుణంగానే నివేదిక ఇచ్చింది. "ఐక్యంగా ఉండటానికి యుసిసి మాత్రమే పరిష్కారం కాదు.." అని పేర్కొంటూ- ఇప్పటికిప్పుడు దేశంలో ఏకరూప పౌరస్మ ?తిని అమలు చేయాల్సిన అవసరం లేదని తెలిపింది. అంతకన్నా ముందు ఏమేమి చేయాలో స్పష్టమైన సిఫార్సులు చేసింది. అయితే, ఆ సిఫార్సులు తమ లక్ష్యానికి భిన్నంగా ఉన్నాయి కాబట్టి, మోడీ ప్రభుత్వం వాటిని కాలం గడిచిపోయేదాకా మురగబెట్టి, తరువాత బుట్టదాఖలు చేసింది. యుసిసి అంశంపైనే 2020లో 22వ లా కమిషన్‌ని నియమించింది. ఆ కమిషన్ అధ్యయనం, అభిప్రాయ సేకరణ పనిలో ఉండగానే ఉత్తరాఖండ్ బిజెపి ప్రభుత్వం యుసిసిపై హడావిడి నిర్ణయం చేసింది ! అందరినీ సమానంగా చూడ్డానికే ఈ చట్టమని వాక్రుచ్చుతున్న ఉత్తరాఖండ్ ప్రభుత్వం- తన పాలనలో దిగజారిన మహిళా హక్కులు, బాలల విద్య వంటి విషయాల గురించి సెలవిస్తే బాగుండేది! మానవ హక్కులు, ఆరోగ్యం, తలసరి ఆదాయం వంటి అనేక కొలమానాల్లో ఆ రాష్ట్రం దారుణంగా వెనకబడటానికి కారణం బిజెపి కాదా? దైనందిన జీవన సమస్యలను పరిష్కరించకుండా వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించటం, భావోద్వేగ అంశాల వైపు ఉసిగొల్పడం ఆ పార్టీ సహజ క్రీడ. ఇంకో రెండు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు రానున్న తరుణంలో నిరుద్యోగం, రైతాంగ సమస్యలు, ప్రభుత్వ రంగాన్ని అమ్మివేయడం, ప్రజలపై భారాలు వంటివి చర్చనీయాంశాలు కాకుండా చేయాలని మోడీ ప్రభుత్వం తలపోస్తోంది. ఈ వ్యూహంలో భాగంగా బిజెపి పాలిత రాష్ట్రాలు ఒక్కొక్కటి యుసిసిని తెర పైకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశ సమైక్యతకు, సమగ్రతకూ కీలకమైన బహుళత్వాన్ని నాశనం చేయాలని చూసే ఈ విద్వేష విన్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకొని, తగిన గుణపాఠం చెప్పాలి!

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: తెలంగాణ ప్రభుత్వం మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు కోసం సమగ్ర మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించనున్నది. ఈ మాస్టర్‌ప్లాన్‌లో నది మొత్తం విస్తీర్ణం, దాని పరిసర ప్రభావ ప్రాంతాలను పరిగణలోకి తీసుకోనున్నారు. ఉస్మాన్‌సాగర్(గండిపేట) జలాశయం దిగువ భాగం నుంచి మొదలై నగరానికి తూర్పు దిక్కున ఉన్న గౌరెల్లి సమీపంలోని ఔటర్ రింగు రోడ్డు సరిహద్దు వరకు, అదేవిధంగా మరో జలాశయమైన హిమాయత్‌సాగర్ దిగువ ప్రాంతం నుంచి బాపుఘాట్ వద్ద మూసీ, ఈసీ నదుల సంగమం వరకు మొత్తం 59 కి.మీ మేర ఉన్న నదీ పరివాహక ప్రాంతానికి సంబంధించి అగ్రిగేట్ మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించనున్నారు. ఇప్పటికే సిమ్యులేషన్ ఫర్ హైడ్రాలిక్స్ పేరుతో రూపొందించే ప్రాజెక్టుకు కన్సల్టెన్సీలను ఎంపిక చేసేందుకు టెండర్ ప్రకటించగా, మరో అగ్రిగేట్ మాస్టర్ ప్లాన్‌లో 5 అంశాలకు ప్రాధాన్యనిస్తున్నారు. బ్లూ మాస్టర్ ప్లాన్, మార్కెట్ ఫీసబిలిటీ స్టడీ, ల్యాండ్ యూజ్ మాస్టర్ ప్లాన్, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మాస్టర్ ప్లాన్, ఫైనాన్షియల్ మాస్టర్ ప్లాన్‌లు ఇందులో ఉంటాయని అధికారులు తెలిపారు. వీటిలో అధిక ప్రాధాన్యతనిస్తున్న బ్లూ మాస్టర్‌ప్లాన్‌లో స్థిరమైన నీటి వనరుల వినియోగానికి సమగ్ర నిర్వహణ వ్యూహాలు, నీటి నాణ్యత నిర్వహణ, పర్యావరణ వ్యవస్థ సంరక్షణ, వరద నియంత్రణ, ఉపశమనం, దీర్ఘకాలిక పర్యవేక్షణ వంటివి ఉంటాయి. అదేవిధంగా రవాణా ఆధారిత అభివృద్ధి అంశం (టీవోడీ)పైనా ప్రత్యేకంగా డిజైన్‌లను కన్సల్టెన్సీలు రూపొందించాల్సి ఉంటుంది. ఇలా ప్రతి అంశానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం ప్రపంచ స్థాయి ప్రమాణాలతో మూసీ సుందరీకరణ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణను రూపొందించనున్నది.

ద్రవిడ పదం. అక్కడ రాజకీయ పార్టీల పేర్లలో ద్రవిడ అనే పదం లేకుండా చూడలేం. అలా లేని పార్టీ సక్సెస్ అయిన చరిత్ర లేదు. అలాంటి చోట పాగా వేసేందుకు భారతీయ జనతా పార్టీ పెద్ద స్కెచ్చే వేసింది. ఇప్పటిదాకా తమిళనాట నాలుగు దశాబ్దాలుగా ఎడిఎంకె, డీఎంకె మధ్యనే ప్రధాన పోరు నడిచింది. మూడో కూటమి ప్రయత్నాలు పలు పార్టీలు చేసినా ఫలితం సూన్యం. కానీ ఇప్పుడు బిజెపి మూడో కూటమి ప్లాన్ చూస్తే మాములుగా లేదు. ప్రస్తుతం తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే కూటమికి ధీటుగా కూటమిని ఏర్పాటు చేస్తోంది. బీజేపీ కూటమిలోని పార్టీల లిస్ట్ చూస్తే.. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న అన్నాడీఎంకే మూడో స్థానానికి వెళ్లిపోయిందా అన్నట్లుంది. తమిళనాట లోక్ సభ ఎన్నికలకు పార్టీలు సిద్ధమవుతున్నాయి. అక్కడ పోరు ఇప్పటిదాకా రెండు పార్టీల మధ్యే ప్రధానంగా ఉండేది ఇప్పటిదాకా. బీజేపీ ఉనికి అనేది కూడా అక్కడ కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏడిఎంకే కూటమిలో బీజేపీ, పీఎంకే, విజయ్ కాంత్?కు చెందిన డీఎండీకే, టి.ఎం.సి పోటీ చేయగా.. ఈ సారి బీజేపీ బయటకు రావడంతో పాటు ఎడిఎంకేతో ఉన్న పార్టీలన్నింటిని తమ కూటమిలోకి తీసుకుంది. సరిగ్గా చెప్పాలంటే ఎడిఎంకే కూటమిలో అన్ని పార్టీలు కలిసి అదే పార్టీని ఒంటరి చేశాయని చెప్పాలి. పీఎంకే తమిళనాట అగ్రకులమైన వన్నియార్ సమాజికవర్గంలో బలమైన ఓటుబ్యాంకు కలిగిన పార్టీ. పీఎంకే 12 స్థానాలు అడుగుతుండగా 7 స్థానాలు ఇచ్చేందుకు బీజేపీ సిద్ధంగా ఉంది. డీఎండీకే 14 స్థానాలు కోరుతూండగా 4 స్థానాలు ఒక రాజ్యసభ సీటు ఇచ్చేవిధంగా చర్చలు జరుగుతున్నాయి. ఇక ఎడిఎంకే బహిష్కృత నేత మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వంను కూడా కలుపునునే వ్యూహంతో ఉంది కమలం పార్టీ.

# అడవుల రక్షణకు కఠిన చర్యలు

## ద్విముఖ వ్యూహంతో అటవీశాఖ కృషి
## పోలీసుల సహకారంతో స్మగ్లర్లకు చెక్

భద్రాద్రికొత్తగూడెం యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: జిల్లాలో అటవీ భూములను ఆక్రమించే వారిని, అటవీ జంతువులను వేటాడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. అటవీ అధికారులు ఇందుకోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. ఓవైపు అడవుల రక్షణ మరోవైపు హరితహారంలో మొక్కలు నాటడం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోబోతున్నారు. ఇప్పటికే అడవులకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయగా సత్ఫలితాలు ఇస్తున్నాయి. అటవీ సంపదను దోచుకునే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోబోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో అటవీ సంపదను దోచుకునే వారిపై ఇకనుంచి సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. అటవీ భూముల ఆక్రమణ దారులపై చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖ, అటవీ శాఖ సమన్వయంతో పనిచేసే విధంగా ప్రణాళికను రూపొంది స్తున్నారు. ఇందు కోసం పోలీస్, అటవీశాఖలు సంయుక్తంతో పనిచేసి అటవీ సంపదను కాపాడాలన్న లక్ష్యంతో కార్యాచరణ సిద్దం చేశారు. అటవీ, పోలీస్ శాఖలు సమ న్వయంతో జిల్లాలో అటవీ సంపదను కాపాడు కోవాలని అటవీ అధికారులు అన్నారు. అటవీ సంపద ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒక్కటైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ సంపద అక్రమార్కుల పాలు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల న్నారు. అటవీ సంపదను కాపాడుకునేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న 20 చెక్‌పోస్టులతో పాటు అదనంగా ఆరు చెక్‌పోస్టుల ఏర్పాటునకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. కలప అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అడవుల రక్షణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో భారీగా మొక్కలను నాటడమే లక్ష్యంగా నిర్ణయించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టారు. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీ ఉంటే మొక్కలను సులువుగా ఆయా గ్రామాల్లో మొక్కలు నాటడంతో పాటు ప్రజలను అత్యధికంగా భాగస్వాములను చేయనున్నారు. నర్సరీలోనే ఆ పంచాయతీల్లో, మండలాల్లో మొక్కలు నాటేలా అధికారులు ప్రణాళికా రూపకల్పన చేశారు. ఇతర మండలాల నుంచి మొక్కలను తీసుకువచ్చి మొక్కలు నాటేలా కాకుండా ప్రతి గ్రామ పంచాయతీ ఖచ్చితంగా ఒక నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలను పెంచే బాధ్యతను అప్పగించారు. జిల్లాకు నిర్దేశించిన మొక్కల లక్ష్యాన్ని నాటేందుకు కృషి చేస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేయడంతో విత్తనాల పంపిణీకి చర్యలు చేపడుతున్నారు. టేకు వృక్ష జాతి అంతరించిపోయే దశలో ఉండడం, గృహ, ఫర్నీచర్ అవసరాలతో పాటు, ఎక్కువ విలువ కలగడంతో టేకు మొక్కలు నాటేలా ప్రభుత్వం నిర్దేశించింది. ఎలాంటి వాతావరణంలోనైనా టేకు మొక్కలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందునే టేకు మొక్కలను పెంచనుంది. టేకు మొక్కలు మినహాయిస్తే మిగతా పూలమొక్కలు, పండ్ల మొక్కలను పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రధాన రోడ్ల వెంట నాటనున్నారు. టేకుతో పాటు వెదురు, దానిమ్మ, నిమ్మ, జామ, సీతాఫలం, బొప్పాయి, కర్నూరం, నిద్ర గన్నేరు, మల్బర్ వేప, గానుగ, వేప, కదంబ, గుల్‌మొహర్, మారేడు, స్పాంథోడియా, కరివేపాకు, గోరింట, ఉసిరి, చింత, రేగు, ఈత, నేరేడు తదితర మొక్కలు ఈ నర్సరీలో పెంచనున్నారు.

# ఓటుకు నోటు కేసును భోపాల్‌కు బదలాయించాలి

## సుప్రీంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి పిటిషన్
## రేంవత్‌రెడ్డికి నోటీసులు ఇచ్చిన సుప్రీం

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు మార్చాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్ నుంచి కేసు విచారణ మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు మార్చాలని ట్రాన్స్ఫర్ పిటిషన్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారణ జరిపింది. కేసు విచారణను భోపాల్‌కు బదిలీ చేయాలన్న వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి, ఇతర ప్రతివాదులకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. సీఎం, హోం మంత్రిగా ఒకరే బాధ్యతలు నిర్వహిస్తున్నారని వెంటనే ట్రయల్ కూడా మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు ట్రయల్ మొదలైతే విచారణపై ప్రభావం చూపే అవకాశం ఉందని పిటిషనర్ జగదీష్ రెడ్డి తరపు న్యాయవాది మోహిత్ రావు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఒకవేళ ట్రయల్‌పై అలాంటి ప్రభావం ఉందనుకుంటే తాము ఎలా చూస్తూ ఉంటామని జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ కేసులో ట్రయల్‌ని నిలుపుదల చేస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా పిటీషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డిపై 88 క్రిమినల్ కేసులు నమోదైనట్లు పిటిషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 100 రోజుల్లో గత ప్రభుత్వం చెప్పినట్లు విన్న పోలీసు అధికారులందరిని నగ్నంగా పరేడ్ చేస్తా అని గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సంబంధిం చిన వివరాలను కూడా ధర్మాసనంకు పిటిషనర్ అందజేశారు. పిటిషనర్ వాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యక్తిగతంగా సీఎం రేవంత్ రెడ్డి, ఇతర ప్రతివాదులకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు నాలుగు వారాల్లో స్పందించాలని అందులో పేర్కొంది.

# బీఆర్ఎస్, బీజేపీ స్నేహం అందరికీ తెలుసు

## కెటిఆర్‌ను సిఎం చేయడానికి కెసిఆర్ యత్నాలు
## ఎమ్మెల్యేలు నిజాలు తెలుసుకుంటే మంచిది
## సభలో సిఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09:బీఆర్ఎస్, బీజేపీ స్నేహంతో ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ సొంత పార్టీ నేతలకు కూడా ముఖ్యమైన విషయాలు చెప్పరని.. బీఆర్ఎస్ నేతలకు అనుమానం ఉంటే తన దగ్గరకు వచ్చి కలిస్తే అన్ని వివరిస్తానని మాట్లాడారు. కేసీఆర్ సీఎంగా ఉండగా కొంత మంది మంత్రులు అవిశ్వాసం ప్రకటించి.. కేటీఆర్‌ను సీఎం చేయాలని చూశారని విమర్శించారు. ఈ ఒత్తిడి తట్టుకోలేక కేసీఆర్ మోదీ దగ్గరకు వెళ్లి కేటీఆర్‌ను సీఎం చేస్తానని చెప్పారని అన్నారు. అందుకు అనుమతి కూడా కోరారని చెప్పారు. ఈ విషయాన్ని మోదీనే స్వయంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మోదీ తీసుకువచ్చిన చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిన విషయాన్ని కూడా రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

# విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ముఖ్యం!

**తిరుమల యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09:** దృఢ సంకల్పం, పట్టుదల మనిషిని విజయ తీరాలకు చేరుస్తుంది. అనుకున్న పనిని నెరవేర్చేలా చేస్తుంది.విజయవంతమైన జీవితానికి అవసరమైనదంతా మనిషి మనసులో కలిగే కుతూహలం మీదనే ఆధారపడి ఉంటుంది. కుతూహలం వల్లనే ప్రశ్నించే మంచి లక్షణం విద్యార్థిలో కనిపిస్తుంది. దానివల్లనే జ్ఞాన తేజస్సు ఆవిర్భవిస్తుంది. మనం ఎదుర్కొనే ప్రతి సమస్య వెనకా ఓ అవకాశం దాగి ఉంటుంది. అది తెలుసు కోవాలన్న కుతూహలం ఉంటే చాలు. ఉన్నదాంతో సంతృప్తి చెందడం మంచిదే కాని- జ్ఞానప్రాప్తి విషయంలో మాత్రం తపన ఎంతైనా అవసరం. ఇష్టంగా చేసే పనికి సమయం లేకపోవడమంటూ ఉండదు. కావలసింది దృఢసంకల్పం. ఏకాగ్రత, ఆలోచనల వల్ల ఆ నైపుణ్యం సిద్ధిస్తుంది. ఒకదారి మూసుకు పోయినప్పుడు జీవితంలో మరోదారి తెరచుకొంటుంది. ఉత్సుకతతో దాన్ని గుర్తించగలగడమే విజయ సూచకం. విజయసాధనకు మూలమైన ఆత్మ విశ్వాసం, కృషి కుతూహలం వల్లనే లభ్యమవుతాయి. ఈ ప్రవృత్తి ప్రతి మనిషికీ అవసరం. అందుకే స్వశక్తిని విడిచి పరాధీనులమై దీనంగా జీవించడం అవమానకరం. మనిషి ఎప్పుడూ ధైర్యంగా నిశ్చయ భావంతో అడుగులు ముందుకు వేసి బతకాలని కోరుకుంటాడు. ఆత్మవిశ్వాసం, స్థిరత్వం- విజయాలకు, సంతోషకరమైన జీవితాలకు మార్గాలు. ఎవరో వచ్చి మన కష్టాలను తీరుస్తారని ఆశించడమంత అజ్ఞానం మరొకటి లేదు. తన శక్తియుక్తులపై మనిషికి నమ్మకం ఉండాలి. మనలోని ప్రాజ్ఞత, వనరులు, సాధన సామగ్రిని కూడగట్టుకొని పరులపై ఆధారపడకుండా అందుకొన్న విజయాలు ఎనలేని ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. అప్పుడు మనకు మనమే యజమానులం. అలాంటి వ్యక్తిత్వం కలిగినవారు నిశ్శబ్దంగా నిస్సందేహంగా నిబ్బరంగా కలత చెందకుండా లక్ష్యాలను సాధిస్తారు. ఎలాంటి సవాళ్లనైనా ఎవరిపై ఆధారపడక ఎదుర్కొనేవాడే ధీరుడని శ్రీకృష్ణ పరమాత్మ బోధించాడు. మనలోని స్థిరసంకల్పమే నిజమైన బలం. ఆ శక్తిని ఆధారం చేసుకొని వనరులను సమకూర్చుకొని సాధించిన కార్యాలు సంతృప్తితో పాటు ఆత్మ బలాన్నిస్తాయి.

# చిగురిస్తున్న ఆశలు.. వెంటాడుతున్న భయాలు



**బోధన్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09:** నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామన్న సర్కారు ప్రకటనలు రైతుల్లో ఆశలు చిగురింపజేస్తున్నాయి. అదే సమయంలో భయాలు సైతం వెంటాడుతున్నాయి. పునరుద్ధరణ నెపంతో కొంతమంది కాంగ్రెస్ నేతలు ఫ్యాక్టరీ అస్తులపై కన్నేసినట్లు ప్రచారం జరుగుతున్నది. ఒకప్పుడు ఆసియాలోనే అతిపెద్ద చక్కెర కర్మాగారంగా పేరొందిన నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత పునరుద్ధరణ కోసమని ఓ కమిటీ ఏర్పాటు చేసింది. నిజాం షుగర్స్ పునరుద్ధరణకు తగిన సలహాలు, సిఫార్సులు చేయాలని కమిటీకి సూచించింది. అయితే, కాలయాపన చేయడానికే కమిటీ వేశారని ఇటు రైతాంగం, అటు కార్మికవర్గం భావిస్తున్నది. మరోవైపు, ప్రభుత్వం నేరుగా ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకోకుండా మరోసారి ప్రైవేట్‌పరం చేయాలన్న ఆలోచనలో ఉందన్న సమాచారం వారిని మరింత ఆందోళనకు గురిచేస్తున్నది. నిజాం షుగర్స్ పునరుద్ధరణ అంశం రాజకీయ శక్తుల జోక్యంతో సంక్లిష్టంగా మారుతుందన్న భయం కార్మికులు, కర్షకులను వెంటాడుతున్నది.

**మళ్లీ మొండి 'చెయ్యే'నా..?:** నాడు సభాసంఘం సిఫార్సులను అమలుచేయని కాంగ్రెస్ పాలకులు.. ఇప్పుడు మరోసారి నిజాం షుగర్స్ పునరుద్ధరణ పాట ఎత్తుకున్నారు. నిజాం షుగర్స్ పునరుద్ధరణ కోసం రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చైర్మన్‌గా, ఎమ్మెల్యేలు పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి, టి.జీవన్‌రెడ్డి, మైనంపల్లి రోహిత్‌రావు, ఉన్నతాధికారులు సభ్యులుగా ఒక కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇప్పుడు ఈ కమిటీలో ఉన్న ప్రజాప్రతినిధులంతా అప్పటి శాసనసభలో ఉన్నారు. నాడు సభా సంఘం నివేదికను బుట్ట దాఖలు చేసిన విధంగానే.. ఇప్పుడు మరో కమిటీ పేరిట కాలయాపన చేస్తారా? అన్న ఆందోళన సహజంగానే కార్మిక, కర్షకులను వెంటాడుతున్నది.

**సభాసంఘం పేరిట నాటకం..:** 2004 అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే నిజాం షుగర్స్ ప్రైవేటీకరణ పేరిట జరిగిన అక్రమాలపై విచారణ జరుపుతామని, ప్రైవేట్ యాజమాన్యం నుంచి ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత నిజాం షుగర్స్ ప్రైవేటీకరణపై శాసనసభా సంఘాన్ని ఏర్పాటుచేశారు. ఆ సభాసంఘంలో ప్రస్తుత బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కూడా సభ్యుడిగా ఉన్నారు. చంద్రబాబు హయాంలో ఫ్యాక్టరీ ప్రైవేటీకరణలో జరిగిన అక్రమాలపై విచారణ కోసం ఈ శాసన సభాసంఘాన్ని నియమించారు. సభాసంఘం 2006లో సమర్పించిన తన నివేదికలో నిజాం షుగర్స్ ప్రైవేటీకరణ అక్రమమని, ఇందుకు పాల్పడినవారిపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని, ఫ్యాక్టరీని ప్రభుత్వం బేషరుతుగా స్వాధీనం చేసుకోవాలని సిఫార్సులు చేసింది. అయితే, కాంగ్రెస్ పాలకులు పదేళ్ల పాలనలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పైగా ప్రైవేట్ యాజమాన్యానికి వత్తాసుగా నిలబడ్డారన్న ఆరోపణలు వచ్చాయి. 2002లో ఫ్యాక్టరీని తన అధీనంలోకి తీసుకున్న ప్రైవేట్ యాజమాన్యం రెండు, మూడేళ్లపాటు లాభాలను చూపించింది. ఆ తర్వాత వరుసగా నష్టాలు చూపిస్తూ? ఫ్యాక్టరీని సంక్షోభంలోకి నెట్టింది., చివరికి 2015 డిసెంబర్‌లో లేఅఫ్ ప్రకటించటంతో నిజాం షుగర్స్ మూతపడింది.

**అస్తులపై కాంగ్రెస్ నేతల కన్ను..:** కమిటీ ఏర్పాటు ఏమో కానీ మరో విష యం రైతులను భయాందోళనకు గురి చేస్తున్నది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు.. ఫ్యాక్టరీ పునరుద్ధరణ పేరిట అస్తులను సొంతం చేసుకోనున్నారనే ప్రచారం జరుగుతున్నది. నిజాం షుగర్స్‌ను మరోసారి ప్రైవేటీకరణ చేయ డం, కొత్త యజమానులకు ఫ్యాక్టరీలను అప్పగించడం కోసమే రేవంత్‌రెడ్డి ప్రభు త్వం కమిటీ ఏర్పాటు నాటకానికి తెర తీసిందన్న చర్చ విస్తృతంగా సాగుతున్న ది. నిజాం షుగర్స్ యూనిట్లపై, ఆ ఫ్యాక్టరీ అస్తులపై కొంతమంది బడా కాంగ్రెస్ నేతలు కన్నేసినట్లు తెలిసింది. ఫ్యాక్టరీ పునరుద్ధరణ పేరిట ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం జరిగితే, విలువైన ఫ్యాక్టరీ భూములు, అస్తులను స్వాధీనం చేసుకోవచ్చన్న కుట్రకు కొంతమం ది అధికార పార్టీ నాయకులు తెర లేపినట్లు ప్రచారం జరుగుతున్న ది. నిజాం షుగర్స్ ప్రారంభం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతులు, కార్మికులకు ఈ రాజకీయ జోక్యం, ఫ్యాక్టరీ అస్తులపై కొందరు కన్నేశారన్న వార్తలు భయాన్ని కలిగిస్తున్నాయి. ఫ్యాక్టరీకి విశాలమైన భూములు, స్థలాలు, వ్యవసాయ భూము లు ఉన్నాయి. వందల కోట్ల విలువచేసే ఈ భూములపై కన్ను పడితే.. నిజాం షుగర్స్ పునరుద్ధరణ మాట ఎలా ఉన్నా ప్రభుత్వ అస్తులు ప్రైవేట్ వ్యక్తులపరమయ్యే అవకాశం లేకపోలేదు. అసలు ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం పునర్ధరణపై సరైన ఎజెండాను రూపొందించకపో వడమే ఈ ప్రచారానికి బలం చేకూరుస్తున్నది.

**ప్రైవేటీకరణను అడ్డుకోని కాంగ్రెస్..:** నిజాం పాలనలో 1937లో బోధన్ కేంద్రంగా స్థాపించిన షుగర్ ఫ్యాక్టరీ.. ఆసియా ఖండంలోనే అతిపెద్ద కర్మాగారంగా పేరొందింది. ఈ ఫ్యాక్టరీ లాభాలతో ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆరు చక్కెర కార్మాగారాలు, మూడు అల్కాహాల్ డిస్టిల్లరీలను, నాగార్జునసాగర్‌లో మెషినరీ యూనిట్‌ను ఏర్పాటుచేశారు. ఇటువంటి గొప్ప ప్రభుత్వరంగ సంస్థను నాటి సీమాంధ్ర పాలకులు తమ అరాచక విధానాలతో నష్టాల ఊబిలోకి నెట్టారు. తెలుగుదేశం, కాంగ్రెస్ పాలకులు పోటీపడి ఈ సంస్థను నాశనం చేశారు. చివరికి అప్పటి సీఎం చంద్రబాబు ఈ ఫ్యాక్టరీని జాయింట్ వెంచర్ పేరిట డెల్టా పేపర్ మిల్స్ లిమిటెడ్‌కు అప్పగించాడు. నిజాం షుగర్స్ మూడు యూనిట్లను జాయింట్ వెంచర్ పేరిట కారుచౌకగా డెల్టా పేపర్ మిల్స్ యజమాని గోకరాజు గంగరాజు స్వాధీనం చేసుకున్నారు. నాడు బీఆర్ఎస్ ఈ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాటాలు చేయగా, కాంగ్రెస్ నాయకులు పట్టనట్టు వ్యవహరించారు. ఫలితంగా, 2002లో నిజాం షుగర్స్ యూనిట్లు శక్కర్‌నగర్ (బోధన్), ముత్యంపేట్ (మెట్‌పల్లి), ముంబాజీపల్లి (మెదక్) యూనిట్లు ప్రైవేట్‌పరమయ్యాయి.





సినిమాలో కంటెంట్ ఉంటే చాలు.. అది తక్కువ బడ్జెట్ చిత్రమైనా కూడా దానిని రీమేక్ చేయడానికి ఇతర భాషల స్టార్లు ముందుకు వస్తారు. ప్రస్తుతం అనసూయ లీడ్ రోల్‌లో నటిస్తున్న మూవీకి కూడా అదే పరిస్థితి ఏర్పడింది. యాంకర్ నుండి యాక్టర్‌గా మారిన అనసూయ చేతిలో పలు సినిమాలు ఉండగా.. అందులో 'అరి' కూడా ఒకటి. ఈ సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాకముందే కోలీవుడ్, బాలీవుడ్ నుండి దీని రీమేక్ కోసం పోటీ మొదలయ్యిందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే దీని రీమేక్ రైట్స్ కోసం ఒక బాలీవుడ్ స్టార్ లైన్‌లో ఉండగా.. తాజాగా ఒక కోలీవుడ్ హీరో కూడా ఇందులో యాడ్ అయ్యాడని సమాచారం. డ్రుచులు, అరిషడ్వర్గాలు అనే కొత్త రకం కాన్సెప్ట్‌తో 'అరి' తెరకెక్కింది. ఈ సినిమాలో వినోద్ వర్మ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. మనుషుల్లో ఉండే లోతైన కోరికలను తీర్చే పాత్రలో వినోద్ వర్మ కనిపించనున్నాడు. ఇక కోరికలు తీరాలి అనుకునేవారు ఒక్కొక్కరుగా వచ్చి తనకు చెప్పుకుంటారు. అదే సమయంలో వారందరి చేత నేరాలకు పాల్పడేలా చేస్తాడు వినోద్ వర్మ. ఆ తర్వాత వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు వస్తాయి, ఎలా మలుపులు తిరుగుతాయి అనేది మిగిలిన కథ. అలా కోరిక తీరడం కోసం తన వద్దకు వచ్చే ఒక పాత్రలో అనసూయ భరద్వాజ్ కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్ విడుదల అవ్వగా.. మూవీ రిలీజ్‌కు మాత్రం సమయం పడుతుంది. ఇంతలోనే 'అరి' రీమేక్ గురించి టాలీవుడ్‌లో చర్చలు మొదలయ్యాయి.

## అడ్వెంచర్ మూవీ ఊరు పేరు భైరవకోన




యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోనన విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్య థాపర్ , వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కేల్‌లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులలో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం ఫిబ్రవరి16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపధ్యంలో హీరోయిన్ వర్ష బొల్లమ్మ'ఊరు పేరు భైరవకోన' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. చిత్రకత చాలా కొత్తగా, అద్భుతంగా అనిపించింది. అసలు ఇలాంటి కథ ఎలా అలోచించగలిగారో అనిపించింది. ఇలాంటి పాత్ర గతంలో ఎప్పుడూ చేయలేదు. చేయగలనా? లేదా? అని ఆలోచించుకోవడానికి కొంత సమయం అడిగాను. తర్వాత ఆనంద్‌కంప్లీట్ నేరేషన్ ఇచ్చారు.అది విగానేచాలా ఆనందంగా అనిపించింది. చేయగలననే నమ్మకం కుదిరింది.ఇందులో భూమి అనే పాత్రలో కనిపిస్తాను. భూమి ట్రైబల్ గర్ల్. తన ఊర్లో తనొక్కరే చదువుకున్న అమ్మాయి. చూడటానికి అందంగా అమాయకంగా కనిపిస్తుంది. తప్పుని నిలదీసే ధైర్యం వున్న అమ్మాయి. ఆ పాత్ర బలం సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు అర్ధమౌతుంది. స్వాతిముత్యం, మిడిల్ క్లాస్ మేలోడీస్ చిత్రాల్లో గర్ల్ నెక్స్ట్ డోర్ పాత్రల్లో కనిపించాను. ఇందులో మాత్రం గర్ల్ నెక్స్ట్ ఫారెస్ట్ పాత్ర అనాలి ట్రైలర్‌లో చూస్తే నాకు ఒక యాక్షన్ సీన్ ఉంటుంది. భూమి పాత్రలో చాలా పవర్ వుంది.నేను హిల్ స్టేషన్(కూర్గ్)నుంచి వచ్చాను. పక్రుతి జీవితంలో ఒక భాగం. నిజ జీవితంలో కూడా మేము చెట్లు, నదులు, కొండలు, జంతువులని ఆరాధిస్తాం. ఆ రకంగా భూమి పాత్ర నేను రిలేట్ చేసుకునే విధంగా వుందని వివరించారు.

## తడిసిన అందాలతో ప్రియా ప్రకాష్..





వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఓరు అధార్ లవ్ అనే సినిమాతో నటిగా తెరంగేట్రం చేసిన ఈ మలయాళీ బ్యూటీ అందులో చిన్న రోల్ లో కనిపించింది. అయితే సాంగ్ లో ఆమె కన్నుకొట్టి ఇచ్చిన స్మైల్ కి కుర్రకారు ఫ్లాట్ అయిపోయారు. రాత్రికి రాత్రి మిలియన్స్ లో ఫాలోవర్స్ వచ్చేశారు. ఓ విధంగా ఈ అమ్మడు అందమే తనని సెలబ్రెటీగా మార్చేసింది. ఓవర్ నైట్ స్టార్ డమ్ తో ప్రియా ప్రకాష్ వారియర్ కి వరుసగా కమర్షియల్ యాడ్స్ చేసే అవకాశం వచ్చింది. ఆమె రెండో సినిమా వచ్చేలోపు పదుల సంఖ్యలో యాడ్స్ చేసి బాగా ఫేమ్ సంపాదించింది. అలాగే ఎప్పటికప్పుడు ఫోటోషూట్ లతో కూడా సందడి చేస్తూ ఉండేది. హీరోయిన్ గా మాత్రం ప్రియా ప్రకాష్ కి ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పాలి. తెలుగులో ఇష్క్ అనే మూవీలో తేజా సజ్జాకి జోడీగా నటించింది. ఆ మూవీ డిజాస్టర్ అయ్యింది. తరువాత చెక్ మూవీలో నితిన్ తో జతకట్టింది. అది కూడా ఫ్లాప్ అయ్యింది. తరువాత మాతృభాషలో మూడు సినిమాలు చేసిన పెద్దగా గుర్తింపు అయితే రాలేదు. పవన్ కళ్యాణ్, సాయి తేజ్ బ్రో మూవీలో సిస్టర్ పాత్రలో కనిపించింది. ఈ పాత్రకి పెద్దగా ప్రాధాన్యత లేదని చెప్పాలి. యారియాన్ 2 మూవీతో హిందీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు అక్కడ మెల్లగా అవకాశాలు పెంచుకుంటుంది. విష్ణు ప్రియా అనే మూవీతో కన్నడ ఇండస్ట్రీలోకి హీరోయిన్ గా అడుగుపెడుతోంది. ఇదిలా ఉంటే ఈ అమ్మడు రెగ్యులర్ గా గ్లామర్ హాట్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. వీటికి లక్షల్లో వ్యూస్ వస్తాయి. తాజాగా ఓనం సమయంలో మలయాళీ అమ్మాయిలు కట్టుకునే వైట్ కలర్ శారీతో సరస్సులో జలకాలాడుతూ సందడి చేస్తోంది. ఈ ఫోటోలు ప్రస్తుతం ఇన్ స్టాగ్రామ్ లో వైరల్ అవుతున్నాయి. వైట్ కలర్ చీరలో ప్రియా ప్రకాష్ వారియర్ దివినుంచి దిగివచ్చిన దేవకన్యలా ఉందనే కామెంట్స్ నెటిజన్ల నుంచి వినిపిస్తున్నాయి. అప్పుడే ఒడ్డుకు కొట్టుకొచ్చిన సాగరకన్యలా అందాలతో ప్రియా ప్రకాష్ మిరిపోతుందని కామెంట్స్ చేస్తున్నారు.

## అఖండ-2 నిర్మాతగా అల్లు ?




'అఖండ' విజయం తర్వాత ఈ సినిమాకు బోయపాటి సీక్వెల్ ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే 'అఖండ 2' సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఇంతకీ ఆ వార్త ఏంటి అంటే.. బోయపాటి త్వరలోనే బాలకృష్ణతో 'అఖండ 2' ఎలా చేస్తున్నట్లు ఈ సినిమాకు అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరించనున్నట్లు తెలుస్తుంది. ఈ ఏడాది చివర్లో జరగనున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికల రాజకీయ ప్రచారానికి విరామం తీసుకోనున్నారు బాలకృష్ణ. ఇక ఎన్నికల అనంతరం బాలయ్య 'అఖండ 2' షూటింగ్‌ను ప్రారంభించనున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.టాలీవుడ్ మాస్ కమర్షియల్ మాస్ బ్లాక్‌బస్టర్స్ దర్శకుడు బోయపాటి శ్రీను, అగ్ర నిర్మాత ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్‌లు త్వరలో ఓ సినిమాకు చేతులు కలపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇంతకుముందు సరైనోడు సినిమా రాగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా అల్లు అర్జున్‌కు మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇక 2016 తర్వాత అల్లు అరవింద్, బోయపాటి చేతులు కలుపుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈప్రాజెక్ట్‌కు సంబంధించి మొదట అల్లు అర్జున్‌తో ఈ సినిమా ఉండబోతుందని అందరూ అందరూ అనుకున్నారు. కానీ అనుహ్యంగా ఈ ప్రాజెక్ట్‌లోకి బాలకృష్ణ వచ్చి చేరాడు.

## సిద్ధిక బటన్ లెస్ ఫోజులు





నేచురల్ స్టార్ నాని సరసన కృష్ణవంశీ తెరకెక్కించిన 'పైసా'లో నటించింది సిద్ధికా శర్మ. మొదటి ప్రయత్నం విఫలమవ్వడంతో సిద్ధిక నిరాశపడింది. కానీ ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో ఫ్యాన్స్ కి కావాల్సిన ట్రీట్ ఇస్తూనే ఉంది. సిద్ధిక నిరంతర ఫోటోషూట్లు అంతర్జాలంలో గుబులు రేపుతూనే ఉన్నాయి. సిద్ధిక కెరీర్ జర్నీ ఆసక్తికరం. అరంగేట్రం మ్యూజిక్ వీడియోలతో పాపులరైన ఈ బ్యూటీ కాలేజ్ రోజుల్లోనే స్టార్ అవ్వాలని కలలు గంది. తొలి ప్రయత్నంలో విజయవంతమైన మోడల్‌గా వర్ధిల్లింది. ప్రఖ్యాత బ్రాండ్‌లకు ప్రచారం చేసింది. సిద్ధిక కమర్షియల్- ప్రింట్ యాడ్స్‌లో తన బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించింది. ఇటీవలి ఇన్‌స్టాగ్రామ్ ఫ్యాషన్ రివిలేషన్‌లో సిద్ధిక అన్ లిమిటెడ్ ట్రీట్ కి యూత్ కి మైండ్ బ్లాంక్ అవుతోంది. తాజాగా డెనిమ్స్ లో సిద్ధిక స్టైల్ స్టేట్ మెంట్ గుండెల్ని మరిగిస్తోంది. సిద్ధిక వైట్ కలర్ బెల్ బాటమ్ ఫ్యాంట్‌ను, దానిపై బ్లూ డెనిమ్ షర్ట్ ని ధరించింది. డెనిమ్స్ కి బటన్స్ పెట్టడం మర్చిపోయింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. సిద్ధిక టూ హా×గా ఉందంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. తెలుగు చిత్రాలలో తన ప్రతిభను ప్రదర్శించిన సిద్ధిక 'అల్ ది బెస్ట్', 'గల్లి కుర్రోళ్లు, పైసా వంటి చిత్రాల్లో నటించింది.

## నీతికి నిజాయితీకి మారుపేరు జబ్బర్ ఖాన్



కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09:నీతికి నిజాయితీకి మారుపేరు పాత్రికే యుడు జబ్బార్ ఖాన్ అని మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రరావు ఆర్ జి త్రీ ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ ఉయ్యాల కుమారస్వామి అన్నారు. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన జబ్బర్ ఖాన్ ఇటీవలే ఉత్తమ విలేఖరిగా అవార్డు అందుకోవడంతో గుండారంలో జబ్బార్ ఖాన్ కు బోకే శాలువాతో అలాగే స్వీట్ తినిపించి గోడ గడియారాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతికి నిజాయితీకి మారుపేరు, ఎవరైనా ఆపదలో ఉంటే నేను ఉన్నానని ఆదుకునే ఆపద్బాంధవుడు, భిన్నత్వంలో ఏకత్వం అనే పదానికి నిదర్శకుడు కుల మత ప్రాంత భేదం లేకుండా, చిన్న పెద్ద వయసుతో తేడా లేకుండా అందరి మన్నలను పొందుతూ, కలుపుగోలుతనం వద్ద ఉందని కుమార స్వామి రామచంద్రరావు పేర్కొన్నారు. తెలంగాణ స్థాయి బిట్ బిట్ అకాడమీ అవార్డు అందుకున్న జబ్బర్ హృదయపూర్వక శుభాకాంక్షల తెలియజేసి పూల బోకే ఇచ్చి, శాలువాతో సత్కరించి, వాల్ క్లాక్, అదేవిధంగా ఐ ఎన్ టి యు సి క్యాలెండర్ బహుకరించి స్వీట్ తినిపించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది జూనియర్ విలేకరులకు ఆదర్శంగా నిలుస్తున్న జబ్బర్ ఖాన్ కు ఈ అవార్డు రావడం ఆనందదాయకమని రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు తీసుకోవాలని వారు ఈ కార్యక్రమంలోసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనం రామచంద్ర రావు , సీనియర్ ఐఎన్టియుసి నాయకులు, ఏగోళపు సత్యనారాయణ గౌడ్, పంజాల వెంకటేశ్వర్లు గౌడ్, అలాగే దుద్దిల్ల శ్రీధర్ బాబు అభిమాన జూనియర్ ఐఎన్టియుసి కార్యకర్తలు, మేకల మారుతి, శ్రీనివాస్, కిరణ్, మహమ్మద్ జుబేరు డ్రిల్ ఆపరేటర్, సుమన్ గౌడ్, మొత్కూరి రాజు, పాల్గొన్నారు.

యదార్థవాది తెలుగు దినపత్రిక



# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### -జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత

### -గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పీ చైర్పర్సన్



జోగులాంబ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరిత గురుకుల ప్రిన్సిపాల్ కి సూచించారు. గురుకుల విద్యార్థులు తమకు హాస్టల్ లో మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం పెట్టడం లేదని బుధవారం గురుకుల పాఠశాల విద్యార్థులు ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకుగానూ రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శుక్రవారం గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం, మార్లబీడు గ్రామంలో కొనసాగుతున్న కేటిదొడ్డి మండల గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం కాకుండా వారి ఇష్టానుసారంగా నాణ్యత లేని భోజనం అందిస్తున్నారని, దీంతో సక్రమంగా భోజనం చేయకుండా ఆకలితో పస్తులుండాల్సి వస్తుందని అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పాఠశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, విద్యార్థులకు నెలనెలా అందించాల్సిన మెస్ చార్జీలు కూడా సక్రమంగా అందించకపోవడంతో తమను చూసేందుకు వచ్చిన మా తల్లిదండ్రులతోనే సబ్బులు, ఇతరత్రా వస్తువులు తెప్పించుకోవాల్సి వస్తుందని అన్నారు. మరీ మాకు నెలనెలా ప్రభుత్వం అందజేసే కాస్మోటిక్ చార్జీలు ఎక్కడికి పోతున్నాయని ప్రిన్సిపాల్ ని అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా లేట్ ఫీజు అంటూ విద్యార్థుల నుంచి ఫైన్ల రూపంలో దాదాపు రూ. 200ల వరకు వసూలు చేస్తున్నారని వాపోయారు. ముఖ్యంగా త్వరలో పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న క్రమంలో మాకు సరైన భోజనం లేకపోతే ఖాళీ కడుపులతో ఎలా చదివేదని, ఒక్కోసారి ఖాళీ కడుపుతో ఉంటూ చదువుపై అసక్తి చూపలేకపోతున్నామని అవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ విషయాలను ఎలాగైనా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడానికే తాము రోడ్డెక్కి నిరసన తెలపాల్సి వచ్చిందని చైర్పర్సన్ కి తెలిపారు. ఇందుకు స్పందించిన అమె ప్రిన్సిపాల్ తో మాట్లాడి ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సమస్యలను కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం అమె విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అమె వెంట కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, తదితరులు ఉన్నారు.

## గులాబీకి దీటుగా కాంగ్రెస్ సభ



నల్గొండ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: నల్గొండలో బీఆర్ఎస్కు పోటీగా భారీ సభకు ప్లాన్ చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఎంపీ అభ్యర్థుల ఎంపికపై సమావేశమైన పీఈసీ.. లోక్సభ ఎన్నికలతో పాటు తాజా రాజకీయ అంశాలపైనా చర్చించింది. కాళేశ్వరం కుంగిన అంశాన్ని సీరియస్గా తీసుకోవాలని ఈ సందర్భంగా పార్టీ నేతలకు స్పష్టంచేశారు సీఎం రేవంత్రెడ్డి.నల్గొండలో బీఆర్ఎస్కు పోటీగా భారీ సభకు ప్లాన్ చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఎంపీ అభ్యర్థుల ఎంపికపై సమావేశమైన పీఈసీ.. లోక్సభ ఎన్నికలతో పాటు తాజా రాజకీయ అంశాలపైనా చర్చించింది. కాళేశ్వరం కుంగిన అంశాన్ని సీరియస్గా తీసుకోవాలని ఈ సందర్భంగా పార్టీ నేతలకు స్పష్టంచేశారు సీఎం రేవంత్రెడ్డి.అసెంబ్లీ ఎన్నికల్లో సత్తాచాటిన హస్తం పార్టీ. పార్లమెంటు ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగించాలనుకుంటోంది. అయితే టికెట్ ఆశించే నేతల జాబితా భారీగా ఉండడంతో.. అభ్యర్థుల వడపోతపై దృష్టిసారించింది అధిష్ఠానం. టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన గాంధీ భవన్లో సమావేశమైన ప్రదేశ్ ఎన్నికల కమిటీ.. పార్లమెంటుకు పోటీచేసే అభ్యర్థుల జాబితాపై చర్చించింది. నియోజకవర్గాల వారీగా ఇద్దరు లేక ముగ్గురు నేతలను పీఈసీ ఎంపిక చేసి ఆ జాబితాను కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన ఈ విధానాన్నే పార్లమెంటు ఎలక్షన్స్లోనూ ఫాలో అవుతోంది హస్తం పార్టీ.

పీఈసీలో కీలక అంశాలపై మాట్లాడిన రేవంత్రెడ్డి.. తెలంగాణలో 15 లోక్సభ స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని చెప్పారు. టికెట్ ఆశించే నేతల సంఖ్య వందల సంఖ్యలో ఉండడంతో అభ్యర్థుల ఎంపిక.. పార్టీకి కష్టంగా మారినట్టు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న 17 లోక్సభ నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు 309 మంది నేతలు దరఖాస్తు చేసుకున్నారు. అయితే గెలిచే అవకాశం ఉన్నవారికే టికెట్లు ఇస్తామని పీఈసీ సభ్యుడు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. దరఖాస్తు చేయనివారి పేర్లనూ పరిశీలిస్తామని.. అభ్యర్థుల ఎంపికలో అధిష్ఠానానిదే తుది నిర్ణయమని తేల్చిచెప్పారు. రానున్న ఎన్నికల్లో 13 సీట్లకు తగ్గకుండా ఎంపీ సీట్లు గెలవడానికి కృషి చేయాలని కాంగ్రెస్ పీఈసీ తీర్మానం చేసింది. అభ్యర్థుల ఎంపికతో పాటు తాజా రాజకీయ అంశాలపైనా చర్చ జరిపారు నేతలు. కాళేశ్వరం కుంగిన అంశాన్ని సీరియస్గా తీసుకోవాలని.. పార్టీ నేతలను సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. బీఆర్ఎస్ సభకు పోటీగా నల్గొండ పార్లమెంట్ పరిధిలో 2 లక్షల మందితో సభ పెట్టాలని కోరారు మంత్రి కోమటిరెడ్డి. ఈ సభకు ప్రియాంక గాంధీని పిలవాలని నిర్ణయించారు.

ఇక కాంగ్రెస్కు పరిపాలన చేతకాలేదన్న బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చారు మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి. ఓవైపు పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధం అవుతూనే మరోవైపు బీఆర్ఎస్ను ధీటుగా ఎదుర్కొవాలని నిర్ణయించింది కాంగ్రెస్ పార్టీ. అందులో భాగంగానే పీఈసీలో నేతలు చర్చలు జరిపినట్టు తెలుస్తోంది.

# తెలంగాణ నుంచి బకాయిలు తెప్పించండి

### కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలకు రోజా సలహా

విశాఖపట్టణం యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. షర్మిల ఇప్పుడు ఏ పార్టీలో ఉందో అందరూ ఒక సారి గమనించాలన్నారు. జగన్మోహన్ రెడ్డిని జైలు పాలు చేసిన పార్టీతో షర్మిల చేతులు కలిపి ఏపీకి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం విశాఖ రైల్వే గ్రౌండ్లో ఆడుదాం - ఆంధ్రరాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. షర్మిలకు సలహా ఇస్తున్నాను... తెలంగాణాలో మీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కదా.. రేవంత్ రెడ్డి సర్కార్ నుంచి మనకి రావాల్సిన రూ. 6 వేల కోట్లు తీసుకురండని సూచించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ హయాంలో ఏపీకి రావాల్సిన రూ. లక్ష 80 కోట్ల అస్తులు రాబట్టాలని షర్మిలకు మంత్రి రోజా సూచించారు. ఇప్పుడు రాష్ట్రంలో టూర్లు పెట్టి జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో పోరాటం చేస్తా అని చెప్పిన షర్మిల.. తన పార్టీని కాంగ్రెస్లో ఎందుకు విలీనం చేశారో చెప్పాలన్నారు. ఏపీలో ఏ లబ్ది పొందడానికి కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నారో అమె తెలపాలని డిమాండ్ చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే కాంగ్రెస్ మీద ఉమ్మేసే వాళ్ళని చెప్పి.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని కాంగ్రెస్లో మళ్ళీ జాయిన్ అయ్యారో షర్మిల చెప్పాలని మంత్రి రోజా డిమాండ్ చేశారు.

# ప్రత్యేకహోదా హామీని విస్మరించిన ప్రధాని

### మోడీ తీరుపై కెవిపి ఘాటు విమర్శలు

విజయవాడ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: మోదీ ప్రభుత్వం ఏపీకు తరతరాలుగా తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ, కేవీపీ రామచంద్ర రావు అన్నారు. శుక్రవారం నాడు కాంగ్రెస్ కార్యాలయంలో అయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ.. ఏపీకు పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్నారని.. అ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. విభజన చట్టంలో హామీలు అమలు కావాలని శక్తికి మించి తాను పోరాడానని తెలిపారు. మోదీ అమరావతికి పవిత్ర జలాలకు బదులు కలుషిత జలాలు తీసుకొచ్చినట్లుందని ఆరోపించారు. వైసీపీ ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఎవరూ ఏపీకి రాజధాని లేదని మోదీని ప్రశ్నించింది లేదని కేవీపీ రామచంద్ర రావు చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. ఇసుక రవాణా, మద్యంలో వచ్చే అర్థిక వనరులు ముఖ్యమంత్రి జగన్తో పాటు బీజేపీకు వాటాలు వెళ్తున్నాయని ఆరోపించారు. అన్ని రాష్ట్రాలల్లో మంత్రులు, పెద్ద స్థాయి నేతలు అరెస్టవుతారని.. కానీ ఈడీ, ఇన్ కం టాక్స్, మోదీ దృష్టిలో ఏపీ క్లీన్గా ఉందని అన్నారు. ఏపీలో మంత్రులు, అధికారులపై చర్యలకు మోదీ అంగీకరించరని దెప్పిపొడిచారు. మోదీ సహకారం లేకుండా ఏపీ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేయగలదా..? అని కేవీపీ రామచంద్ర రావు ప్రశ్నించారు.

# ప్రధాని మోడీతో సిఎం జగన్ భేటీ

**ఎన్నికల ముందు గంటన్నరపాటు సుదీర్ఘ చర్చ**

**పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం**

**పోలవరం, నిధులు తదితర అంశాలపై చర్చించినట్లు సిఎంవో వెల్లడి**



న్యూఢిల్లీ, : పోలవరం సహా నిధుల విడుదలకు సంబంధించి ఎపి సిఎం జగన్ ప్రధానిని కోరారు. ప్రధాని మోడీతో గంటన్నరపాటు భేటీ అయిన సిఎం సమస్యలతో పాటు తాజా రాజకీయాలపైనా చర్చించినట్లు సమాచారం. అనంతరం ఆయన ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ను కలిశారు. ఈ క్రమంలోనే పోలవరం నిధులు విడుదల చేయాలని సీఎం జగన్ ప్రధాని మోడీని కోరారు. పోలవరం ప్రాజెక్టులో కాంపొనెంట్ వారీగా సీలింగ్ ఎత్తివేయడానికి కేంద్ర ఆర్థికశాఖ అంగీకరించిందని, దీంతోపాటు ప్రాజెక్టు తొలివిడతను సత్వరమే పూర్తిచేయడానికి రూ.12,911కోట్ల నిధుల విడుదలకూ అంగీకరించిందని, ఈరెండు అంశాలు కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం ఎదరుచూస్తున్నాయని, దీనిపై తక్షణమే దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి కోరారు. పోలవరం మొదటి విడత పూర్తిచేయడానికి దాదాపు రూ.17,144 కోట్లు ఖర్చు అవుతాయని, ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదన కూడా జలశక్తిశాఖ పెండింగ్లో ఉందని వెంటనే పరిశీలించి అమోదం తెలపాలని కోరినట్లుగా సీఎంవో తెలిపింది. పార్లమెంట్లో ప్రధాని మోదీతో పాటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్తో సమావేశం అయ్యారు. ప్రధానమంత్రితో జరిగిన సమవేశాలు రాష్ట్రానికి చెందిన కీలక అంశాలపై చర్చ జరిగినట్లుగా సీఎంవో వర్గాలు తెలిపాయి. 2014 జూన్ నుంచి మూడేళ్లపాటు తెలంగాణ రాష్ట్రానికి ఏపీ జెన్కో విద్యుత్ సరఫరా చేసిందని, దీనికి సంబంధించిన రూ.7,230 కోట్ల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, వెంటనే వీటిని చెల్లించేలా చూడాలని సీఎం కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ప్రత్యేక హోదా సహా ఇతర హామీలను కూడా అమలు చేయాలని కోరిన సీఎం. రాష్ట్ర ఆర్థిక పురోగతికి ప్రత్యేక హోదా అవసరమని, పెట్టుబడులు రావడమే కాకుండా తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఏర్పాడతాయని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించామని, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేలా రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే కొన్ని కాలేజీల్లో తరగతులు కూడా ప్రారంభం అయ్యాయని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం... కాలేజీల ఏర్పాటుకు సంబంధించి తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరాన్ని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదిం చిన భోగాపురం, భీమిలి, రుషికొండ, విశాఖపట్నం పోర్టులను కలిపే 55 కిలోమీటర్ల 6 లేన్ల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం కోరారు. విభజన చట్టంలో పేర్కొన్న విశాఖపట్నం-కర్నూలు హైస్పీడ్ కారిడార్ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకూ పొడిగించాలని, దీనిపై తగిన పరిశీలనలు పూర్తిచేసిన ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలన్నారు. కడప- పులివెందుల- ముదిగుబ్బ- సత్యసాయి ప్రశాంతి నిలయం- హిందూపూర్ కొత్త రైల్వేలైన్ను దీంట్లో భాగంగా చేపట్టాలని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. అలాగే విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా అమోదం తెలపాలని కోరారు. ప్రధానితో భేటీ తర్వాత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనే సీఎం జగన్ పార్లమెంట్ లో సమావేశం అయ్యారు. ఏపీకి రావాల్సిన నిధులపై చర్చించారు. పార్లమెంట్ లోకి వెళ్లేటప్పుడు.. వచ్చేటప్పుడు మీడియా ప్రతినిధులు మాట్లాడమని కోరినా సీఎం జగన్ స్పందించలేదు. పార్లమెంట్ నుంచి బయటకు వచ్చేటప్పుడు అప్పటికే పీవీకి భారతరత్న ప్రకటించారు. దీనిపై స్పందించాలని కోరినా సీఎం పట్టించుకోలేదు. విజయసాయిరెడ్డి స్పందిస్తారని చెప్పి వెళ్లిపోయారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఇవాళ తన పార్టీ ఎంపీలతో కలిసి పార్లమెంట్కు వెళ్లారు ముఖ్యమంత్రి జగన్. ముందుగా పార్లమెంట్ భవనంలో ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. ఎన్నికల ముందు వీరిద్దరి భేటీ కీలకంగా మారింది. పెండింగ్ బిల్లులు, విభజన హామీలతోపాటు.. తాజా రాజకీయ అంశాలపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ ఏపీ అంశాల్ని ప్రస్తావిస్తూనే వచ్చారు సీఎం జగన్. ప్రధానికి కొన్ని వినతిపత్రాలు కూడా ఇస్తూ వచ్చారు. ఐతే.. ఈసారి మీటింగ్ చాలా సుదీర్ఘంగా జరగడం బట్టి చూస్తే.. రాజకీయ అంశాలు కూడా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ఉదయం 11 గంటల 10 నిమిషాలకు సీఎం జగన్ ప్రధాని ఛాంబర్కి వెళ్లారు. అ సమయంలో ఏపీ బీజేపీ ఇన్ఛార్జ్ మురళీధరన్ కూడా అక్కడే ఉన్నారు. జగన్ వెళ్లిన కాసేపటికి మురళీధరన్ బయటకు వచ్చేశారు. హోంమంత్రి అమిత్షా కూడా ఆ సమయంలో ప్రధాని ఛాంబర్లోనే ఉన్నారు. ప్రధాని మోదీ తర్వాత అర్థికమంత్రి నిర్మలా సీతారామన్తో జగన్ భేటీ అయ్యారు.

# పివి సంస్కరణలే నేటికీ దిక్సూచి

### దేశగతిని మార్చిన అపర మేధావి

### భారతరత్న ఇచ్చి గౌరవించిన బిజెపి

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: భారతదేశ అర్థిక స్థితిగతులను అనూహ్యంగా మార్చి పారిశ్రామిక ప్రగతికి గేట్లు తెరిచిన అర్థిక సంస్కర్త దివంగత పివి నరసింహారావు. అందుకే దేశం ఇవాళ విదేశాలతో పోటీ పడేలా చేయడం తన దూరదృష్టితో నిర్ణయాలు తీసుకున్నారు. ఎప్పటినుంచో పివికి భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది. పదేళ్ల కాంగ్రెస్ పాలనలో అయనను పూర్తిగా విస్మరించినా.. బిజెపి ప్రభుత్వం పివిని స్మరించింది. ఆయన సేవలను గుర్తించింది. అయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది. 2004 డిసెంబర్ 23న పివి మరణించారు. అయన మరణంతో దేశం గొప్ప మేధావిని కోల్పోయింది. అర్థిక పరిస్థితులను అంచనా వేసుకు న్నప్పుడు పివికి ముందు పివి తరవాత అన్న లెక్కలు వేసుకునే స్థితి చెప్పుకోక తప్పదు. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వాలు కలిగినవారు బహు అరుదుగా ఉంటారని పివి తనరాజకీయ జీవితంలో నిరూపిం చారు. అలాగే పదవుల కోసం వెంపర్లాడుతున్న నేటి రాజకీయాల్లో పదవులు వాటంతటవే వెతుక్కుంటూ రావడం...వాటికి వన్నె తేవడం కూడా బహు అరుదు. ఓ మహానుభావుడు పివి రూపంలో భారతదేశానికి సాక్షాత్కరించడం కూడా దేశం చేసుకున్న అదృష్టంగా చూడాలి. నిజానికి ఎక్కడో వరంగల్ జిల్లా వంగరలో పుట్టి దేశానికి దిక్సూచిగా అయిన తీరు గమనిస్తే ఎక్కడా అయన రాజకీయాలు చేయలేదు. రాజకీయాలు అయన అసవరాన్ని గుర్తించాయి. ఇందిర అయినా...రాజీవ్ అయినా అయనలోని అపార ప్రతిభను గుర్తించి చేరదీసారే తప్ప మరోటి



కాదు. రాజకీయాల్లో స్థితప్రజ్ఞత ఉన్న అరుదైన నేతల్లో పివి ముందుంటారు. అయన స్వార్థం కోసం ఏనాడూ రాజకీయాలు చేయలేదు. అలాగే అయనలోని స్వార్థం దేశానికి మంచి చేయాలన్న తపన తప్ప మరోటి కాదు. రాజకీయాల్లో రాణించడం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూ..ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.... అవసరమైతే ప్రత్యర్థులను మట్టుపెట్టడం లాంటి నేటి రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వం కలిగిన మహాను భావుడు దివంగత పివి నరసింహారావు. అయన ప్రధాని గా ఉన్నకాలంలో చేపట్టిన అర్థిక సంస్కరణలే ఇవాళ దేశానికి అన్నం పెడుతున్నాయి. మన యువత విదేశాలకు ఉద్యోగాల వేటకు వెళ్లగలుగు న్నారు. అయన రాజకీయాల్లో స్వశక్తితతో,ప్రతిభతో రాణించారే తప్ప అడుగులకు మడుగులు ఒత్తి రాలేదు. అ మహానభావుడు మన తెలుగు వాడైనందుకు మనమంతా గర్వపడాలి. అలాంటి రాజకీయవేత్త ఒకరు భారత ప్రధాని అయినందుకు మనమంతా ఎంతో అదృష్ట వంతులం. అలాంటి వ్యక్తిని నీచాతినీచంగా అవమానించిన ఘనత కాంగ్రెస్ది, దాని అధినేత్రి సోనియాది. పివి కాంగ్రెస్కు ఎంతో పేరు తెచ్చారు. అయన పాలనా సంస్కరణలతో దేశానికి అలాగే కాంగ్రెస్ పార్టీకి చరిత్రలో లిఖించదగ్గ ఘట్టాలను అందించారు. సానుకూల, ప్రతికూల రాజకీయాలను ఆమూలాగ్రం ఔపోసన పట్టిన ఘటికుడు అయన. అందుకే వాటిని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా పాలన చేసి..తిరుగలేని నేతగా రుజువు చేసుకున్నారు. నిజానికి పివి హయాం తరవాత సంకీర్ణాలు మొదలయ్యాయి. పివి కూడా అనాడు సంకీర్ణ రాజకీయాలకు తెరతీసి ఉంటే దేవేగౌడ స్థానంలో మళ్లీ పివియే ప్రధాని అయ్యేవారు. తనకున్న స్థానాలతో తానే మరోమారు ప్రధానిగా అయ్యేందుకు సంకీర్ణ రాజకీయాలు నెరపి ఉంటే భారత చరిత్ర మరోలా ఉండేది. అయనకు అనాడు ఈ అలోచన రాక కాదు. కానీ కుళ్లు రాజకీయాలు మోయడం ఇష్టం లేకే అయన అలాంటి ప్రతిపాదనలు చేసి ఉండక పోవచ్చు.అయినా అయన పాలనా కాలం ఓ స్వర్ణయుగం. ముఖ్యమంత్రిగా,కేంద్రమంత్రిగా,ప్రధాన మంత్రిగా, అర్థిక సంస్కరణ లను అద్వితీయంగా అమలుపరిచిన పాలనాదక్షుడు పీవీ నరసింహరావు. అందుకే బహుముఖ ప్రజ్ఞాశాలిగా అయన చరిత్ర పుటల్లో నిలిచిపోతారు. దేశం తీవ్ర అర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ,ఊహించని రీతిలో అర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మార్కెట్ సరళీకరణ విధానాన్ని రూపొందించి భారత్కు మార్గాన్ని చూపారు. ఇప్పుడా మార్గంలోనే మన అర్థిక వ్యవస్థ నడుస్తోంది. అయన చూపిన బాట నుంచి పక్కకు తప్పినప్పుడల్లా మళ్లీ సంక్షోభాలు ఎదుర్కొంటున్నాం. పీవీ జీవిత కాలంలో అనేక సందర్భాలలో, అయనను తక్కువగా అంచనా వేసిన కాంగ్రెస్ ఇక ఎప్పటికీ కోలుకోదు. అయనకు చేసిన అవమానం అంతాఇంతా కాదు. కానీ పదవుల కోసం వెంపర్లాడే వారు పివిని అవమానించినా పట్టించు కోకుండా మిన్నకుండి ఇవాళ అయన గురించి మాట్లాడుతున్నారు.అయనను భారతరత్నతో గౌరవించాలన్న డిమాండ్ ఉన్నా...సంకుచిత రాజకీయాల కారణంగా దూరం పెట్టారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.